# రాజస్థాన్ జానపద కథలు

రచన:

**సౌభాగ్య**

ప్రచురణ :

సరోజారాయ్ కమ్యూనికేషన్స్

నిశ్చింత్ టవర్స్, ఫ్లాట్ నెం. 306, అశోక్‌నగర్, హైదరబాద్-500 020. ఫోన్స్: 040-27623320

# RAJASTHAAN JANAPADA KATHALU


Written by :

**SOWBAGHYA**

Address :



First Edition : 2015

Rs. 80/-

Composed, Designed & Printed at :

**SAROJA ROY DTP & Graphics**,

HYDERABAD.

Printed at:

**AKRUTHI OFFSET PRINTERS**

1-1-191/A, Chikkadapally, Hyderabad - 500 020

Ph: 27664525, 66626475.



© Publisher



***Published by:***

**SAROJA ROY Communications**

**Nischit Towers, Flat No. 306, Ashok nagar,**

**Hyderabad - 500 020. Ph: 040-27623320.**

# రచయిత గురించి



సౌభాగ్య అసలు పేరు విజయకుమార్. సౌభాగ్య అన్నది అతని కలం పేరు. తెలుగు ఎం.ఎ. చేశారు. ఆబిడ్స్‌లోని గ్రామర్ స్కూల్లో టీచర్‌గా పనిచేసి ఇటీవలె రిటైరయ్యారు. గత నాలుగు దశాబ్దాలుగా సౌభాగ్య తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో విశేష కృషి చేశారు.

సౌభాగ్య కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడు. సంధ్యా బీభత్సం, కృత్యాద్యవస్థ, సింహావలోకనం, పునరుత్థానం, ప్రేమ కవితలు, యాభై దాటిన యవ్వనం సౌభాగ్య కవితా సంపుటాలు. సాహిత్య వ్యాసాలు, సమీక్షలు, వ్యాసాలు ద్వేషాలు సౌభాగ్య విమర్శ గ్రంథాలు.

ప్రసిద్ధ ఉర్దూ కవులు, ప్రాపర్టియస్ కవిత, ఆధునిక ప్రపంచకవులు, రెండు వందల ఏళ్ళ జాన్‌కీట్స్, ఇరవయ్యో శతాబ్దం ఇంగ్లీషు కవులు, ఈ కాలం కవులు, వజ్ర శకలాలు, మొదలయినవి ప్రపంచ సాహిత్య పరిచయ గ్రంథాలు. శిఖామణి, యాకూబ్, ఆశారాజు, కందుకూరి శ్రీరాములు, కె.ఎస్. రమణ తదితర కవులపై కవిత్వ పరామర్శ గ్రంథాలు రాశారు. ఆస్కార వైల్డ్ ఆలోచనలు, నిత్య జీవితంలో ధ్యానం, అద్భుతమైన కథలు, పాశ్చాత్య సంగీత కారుల జీవితాలు, తావో తరంగాలు వంటి వైవిధ్య తాత్విక రచనలు చేశారు. అక్బర్ బీర్బల్ కథలు, గ్రీకు రోమన్ కథలు, ఈసఫ్ కథలు, మంచి మంచి కథలు వంటి ఎన్నో పిల్లల కోసం కథా సంపుటాలు తెచ్చారు.

ప్రపంచ ప్రసిద్ధమయిన జోక్స్ రెండు సంపుటాలు తెచ్చారు.

సుప్రసిద్ధ మార్మికుడు ఓషో రచనల్ని తెలుగువాళ్ళకు పరిచయం చేసే పనిలో వున్నారు.

**- పబ్లిషర్**

## విషయ సూచిక

1. సంకల్పం
2. విధి విచిత్రం
3. ఎవరు తవ్విన గోతిలో వాళ్ళే
4. వరం
5. యువతి సాహసం
6. పాయసంపై కోరిక
7. చేసుకున్న వాడికిచేసుకున్నంత
8. యువమంత్రి
9. తెలివయిన వ్యాపారి
10. తెలివైన అమ్మాయి
11. మాట విలువ
12. ముగ్గురు దొంగల వ్యవసాయం
13. రాజపుత్రుడి త్యాగం
14. గుర్రబ్బండి
15. గడ్డి విలువ
16. విలువైన ఖడ్గం
17. అమాయకుడి తెలివి
18. అదృష్టం దయదలిస్తే
19. ఎగిరే ఏనుగు
20. ఛోటూ వైద్యం
21. రెండోసారి వచ్చిన ఆలోచన

# 1 సంకల్పం

అమర్‌సింగ్ వివేకంతుడయిన వృద్ధుడు. చేతిలో కర్రగానీ లేని దరిద్రపు దినాలు అతనికి తెలుసు కానీ ఎట్లాగయినా శ్రమించి కష్టపడి జీవితంలో విజయాన్ని అందుకోవాలని ఆ రోజుల్లో నిర్ణయించుకున్నాడు. కానీ పది సంవత్సరాలు,యిరవై సంవత్సరాలు అష్టకష్టాలు పడ్డాడు. కానీ ఎప్పుడూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. ఎప్పటికయినా తను కష్టాల్ని గట్టెక్కుతాననే గుండెనిబ్బరంతో వుండేవాడు. చివరికి అదృష్టం అతన్ని వరించింది. జీవితంలోని చరమదశలో అతన్ని దైవం చల్లగా చూశాడు. అతను ప్రతి పైసా కూడబెట్టేవాడు. అట్లా వెనకేసిన ధనాన్ని దాచిపెట్టేవాడు. ఒకరోజు తాను పాతిపెట్టిన ధనాన్నంతా తవ్వితీసి ముందే సుకుని చూసి మరిసిపోయాడు. అతని వూహకు అందనంత ధనం తనముందు చూసి అతను ఉబ్బితబ్బిబ్బయ్యాడు. ఆ ధనంతో మూడుకార్లు పండే పోలాల్ని కొన్నాడు. అది ఆ గ్రామంలోనే గొప్ప పొలం. సంతకు వెళ్ళి మంచి ఆరోగ్యంగా వున్న బలిష్ఠంగా వున్న ఎద్దులు కొన్నాడు. ఆనాటి నుంచి అతను వెనక్కి తిరిగి చూడలేదు. చక్కగా వ్యవసాయం చేసుకుని మంచి పంటలు పండించి సంపన్ను డయ్యాడు. విశ్రాంతిగా హాయిగా జీవించాడు. కానీ క్రమశిక్షణగా జీవించాడు.

అమర్‌సింగ్‌కు ముగ్గురు కొడుకులు. అన్నదమ్ములు ఎంతో అనుబంధంతో కలిసిమెలిసి వుండేవాళ్ళు. కానీ అమర్‌సింగ్ ప్రపంచాన్ని చూసినవాడు. అన్నదమ్ముల మధ్య యింత అనుబంధం చివరిదాకా వుంటుందనీ అతను నమ్మలేదు. ఎందుకంటే వాళ్ళకు పెళ్ళిళ్ళవుతాయి. పిల్లలు పుడతారు. ఆస్తిపాస్తుల పంపకాలు జరుగుతాయి. అప్పుడు పరిస్థితులు వేరుగా వుంటాయి. కాబట్టి ఆస్తిపాస్తుల పంపకాల గురించి ఆలోచించి కొడుకుల్ని పిల్చాడు. తన ఆలోచనని వాళ్ళముందు పెట్టాడు.

నేను ముసలి వాణ్ణయ్యాను. నేను ఎన్నాళ్ళో బతకను ఎంతవరకూ మీరందరూ కష్టపడి పనిచేస్తూ వుంటే అంతవరకూ యిబ్బంది వుండదు. నానించీ మీరు ఏమీ ఆశించే పనివుండదూ. నేను చనిపోయాకా మీకు ఎవరికీ వారుగా స్వతంత్రంగా జీవించాలని వుంటుంది. అందుకని దానికి సంబంధించి నేను ఆలోచించాను. నేను ఆస్తిని మీవయస్సు బట్టి భాగాలు చేశాను. యిప్పుడే ఆ వీలు నామాని రాసిపెట్టాను. దాన్ని నా మంచం

కిందే పాతి పెట్టాను. మీకు ఎప్పుడు అవసరమనిపిస్తే అప్పుడు దాన్ని మీరు తీసిచూడవచ్చు అన్నాడు.

కొడుకులు తండ్రిమాటకు అంగీకరించారు. అమర్‌సింగ్ ఆనందంగా జీవించి కొన్నాళ్ళ అనంతరం ఈ ప్రపంచాన్ని వదిలి వెళ్ళాడు. కొంతకాలం అంతా బాగానే గడించింది. కొడుకులు బాగా కష్టపడి వాళ్ళ అవసరానికీ మించి సంపాదించారు. సంపాదించిన దాంట్లో ముగ్గురు సమంగా పంచుకున్నారు. పెళ్ళిళ్ళు చేసుకున్నారు. తండ్రులయ్యారు. పిల్లలు గొడవపడితే తల్లులూ గొడవపడ్డారు. అప్పుడు అన్నదమ్ములు అసహనంగా యిబ్బందికి లోనయ్యారు.

అప్పుడు మనం ఎవరికివారు వేరు కాపురాలు పెడితే మంచిది. అట్లా అయితే ఈ గొడవలకు సమాప్తి వుంటుంది. మననాన్న ఆస్తిపంపకం గురించి వీలునామా విషయం ఎలాగూ మనకు చెప్పాడు. కాబట్టి నాన్న మంచం కింద తవ్వి దాన్ని బట్టి మనం ఆస్తి పంచుకుందాం. అని నిర్ణయించారు.

జాగ్రత్తగా మంచం కింద తవ్వారు. ముందే రాగి బిందెలు బయటపడ్డాయి. ఒక బిందెలో మట్టి రెండో బిందెలో ఎముకలు, మూడోదానిలో బొగ్గు కనిపించాయి. సోదరులు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. వాళ్ళు ఆశించింది వేరు. వాళ్ళకు కనిపించింది వేరు. యిట్లా జరుగుతుందనీ వాళ్ళు వూహించనేలేదు.

కానీ వాళ్ళకు తండ్రి ఏదీ వూరికే చెయ్యడని దీని వెనక ఏదో అర్థం వుంటుందనీ అనుకున్నారు. కానీ ఎంత ఆలోచించినా వాళ్ళకు అంతుపట్టలేదు. అంతా అయోమ యంగా అనిపించింది.

అప్పుడు వాళ్ళు గ్రామపెద్దల్ని సమావేశపరిచి జరిగిన సంగతి చెప్పారు. ఆ గ్రామపెద్దలు తలబిరుసుగాళ్ళు. తాము చాలా జ్ఞాను లని,మేధస్సు వున్నవాళ్ళని వాళ్ళకు పొగరు. ఎంతటి పెద్ద సమస్యనయినా క్షణంలో పరిష్కరించగలమని వాళ్లధీమా. కానీ అమర్‌సింగ్ కొడుకులు తమ సమస్యని వాళ్ళ ముందు పెట్టేసరికి వాళ్ళ బుర్రతిరిగిపోయింది. ఎందు కంటే అంత చిత్రమైన సమస్య అంతవరకూ వాళ్ళ దృష్టికి రాలేదు. ఏం చెప్పుదామన్నా వాళ్ళగొంతు పెగల్లేదు. అయోమయంలో పడ్డారు. మొత్తానికి గ్రామపెద్దలు తమ ఓటమిని అంగీకరించక తప్పలేదు. ముగ్గురు సోదరులకు నిరాశే మిగిలింది. వూళ్లో యితర పెద్దమనుషులెవరూ ఈ చిక్కుముడి విప్పలేక పోయారు.

చివరికి తమ సమస్యని తామే పరిష్కరించుకోవాలని సోదరులు నిర్ణయించుకున్నారు.

తమ తండ్రి ఈ మూడు కుండల్ని పెట్టాడు యిందులో ఏకుండ ఎవరిదో తెలుసుకుకోవాలని తమ సమస్యని పరిష్కరించే వివేకవంతుణ్ణి వెతుక్కుంటూ బయల్దేరారు.

చాలా రోజులు ప్రయాణించి అందమయిన సరోవరాలున్న ఉదయపూరు నగరాన్ని చేరారు. విచారిస్తే నగరం ఉత్తర దిశలో ఒక వృద్ధుడయిన సన్యాసి వుంటాడని ఆయన క్లిష్టమయిన సమస్యల్ని పరిష్కరిస్తాడని తెలుసుకున్నారు.

నగరవాసులు మీ సమస్యని ఎవరయినా పరిష్కరిస్తా డని మీరు భావిస్తే అతను ఆ సన్యాసే!అని భరోసా యిచ్చారు.

వాళ్ళు వెతుక్కుంటూ ఆ వృద్ధ సన్యాసిని కనుక్కుని ఆయనకు నమస్కరించి 'గురుదేవా' మా సమస్యని మీరే పరిష్కరించాలి! అని తమ తండ్రి చర్య గురించి వివరించారు. ఆ సన్యాసి నవ్వి మీరు కొంత ఆలోచించి వుంటే యింత దూరం వచ్చే శ్రమ తప్పేది కదా! అని నవ్వాడు. సోదరులు తమ ప్రయత్నాలన్నీ వివరించారు.

సన్యాసి! మీ నాన్న ఎంతో వివేకవంతుడు పెద్దవాడికి మీ నాన్న మట్టి నిండిన కుండనిచ్చాడు. అంటే పొలాన్ని అందులో పండే పంటని యిచ్చాడన్నమాట. రెండోవాడికి ఎముకలు యిచ్చాడు. అంటే ఎద్దులిచ్చాడు. మూడోవాడికి బొగ్గు అంటే బంగారంతా యిచ్చాడు. మీ తండ్రి నిర్ణయంతో మీరు సంతృప్తి పడ్డారని నేను ఆశిస్తున్నాను. కాబట్టి ఆయన పంపకంలోని అంతరార్థాన్ని మీరు గ్రహించండి! అన్నాడు.

ముగ్గురు సోదరులు తండ్రి నిర్ణయంతో తృప్తి పొంది సన్యాసికి కృతజ్ఞతలు చెప్పి గ్రామం చేరి అన్యోన్యంగా ఆనందంగా జీవించారు.

# 2 విధి విచిత్రం

వర్షాకాలం వచ్చింది. జనాలలో చైతన్యం కలిగింది. పొలాలు దున్నారు. గింజలు వేశారు. అందరూ పనులతో హడావుడిగా వున్నారు. ఎద్దుల్ని, నాగళ్ళని తీసుకుని పొలాలవేపు సాగారు. చూస్తూ వుండగానే పొలాల్లో పచ్చని మొలకలు మొదలయ్యాయి. ఎంతదూరం చూసినా పచ్చదనం కళ్ళకు చల్లదనాన్నిచ్చింది. ఎంత గొప్ప దృశ్యం. ఎంత చల్లని దృశ్యం. క్రమక్రమంగా పంటపొలాలు ఎదిగాయి.

అప్పుడు వున్నట్లుండి వాతావరణంలో హఠాత్తుగా మార్పు చోటు చేసుకుంది. వేడిమొదలయింది. మధ్యాహ్నమయ్యేసరికి రైతులెవరూ ఎండలో నిల్చోలేకపోయ్యారు. సూర్యుడు మండిపోయాడు. నిప్పులు చెరిగాడు. రైతులు ఆందోళనకు గురయ్యారు. వర్షాలు రాకుంటే పంటలు మాడిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

అప్పుడు వున్నట్లుండి ఆకాశంలో ఒక మేఘం కనిపించింది. రైతులు నిట్టూర్పుతో ఆ మేఘంకేసి ఆశగా చూశారు. ఆ చిన్న మేఘం చూస్తూ వుండగానే క్రమక్రమంగా పెరిగి పెద్దదైంది. నల్లగా దట్టంగా అల్లుకుంది. ఇతర మేఘాలు వచ్చి చేరాయి. వున్నట్లుండి వురుములు మొదల య్యాయి. మెరుపులు మెరిశాయి వర్షం మొదలయింది. కుండపోతగా కురిసింది. సముద్రమే పొంగి వచ్చి గ్రామాన్ని ముంచేస్తున్నట్లనిపించింది. గ్రామస్థులు బిక్కుబిక్కు మంటూ యిళ్ళలో ముడుచుకుని కూచున్నారు.

ఐదుమంది రైతులు వాళ్ళపొలాలు పక్కపక్కన వున్నాయి. కుండపోతవాన నుండి తప్పించుకునేందుకు దగ్గర్లో వున్న ఒక పిప్పిళ్ళ వృక్షం కిందకు చేరారు. వానీ వాళ్ళు తడిచిముద్దయ్యారు. వాన బారి నుండి వాళ్ళను చెట్టు రక్షించ లేకపోయింది. దానికి తోడు వురుములు,మెరుపులు, ఒక పిడుగు పడింది. వాళ్ళు వొణికిపోయారు. వాళ్ళని నీళ్ళు చుట్టుముట్టాయి. గాలి తీవ్రంగా వీచింది. చెట్టుకూలిపోతుందేమో అన్నంతగా కదిలింది. ఐనా పాపం వాళ్ళు ఏం చేస్తారు? ఇంత వర్షంలో యింటికి వెళ్ళలేరు.

ఒక రైతు మనం చెట్టుకింద నిల్చోవడం ప్రమాదకరం. ఏక్షణంలో నైనా పిడుగు పడే వీలుంది. అప్పుడు మనలో ఏవరో ఒకరు చచ్చిపోతారు. అన్నాడు యింకో రైతు, అయితే ఏంచేద్దామంటావు అన్నాడు.

మనం పరిష్కరించాల్సిన విషయం అదే. అయితే నాకు ఏమని పిస్తుందంటే ఎప్పుడో పిడుగుపడుతుంది. మనలో ఒకడెవడో చనిపోతాడు, అని నాకు అనిపిస్తుంది, అన్నాడింకో రైతు.

అందరూ నిశ్శబ్దంగా వుండిపోయారు. ఎందుకంటే అదే సందేహం అందరి మనసున వెదిలింది.

ఐతే ఎవరు చనిపోతారో మనకయితే తెలీదు, మొదట మనల్ని మనం ఎట్లా రక్షించుకోవాలో ఆలోచించాలి, అన్నాడో రైతు.

నేను దాన్ని గురించే ఆలోచించాను. ఒక పథకం వేశాను మీరందరూ దానికి కట్టుబడాలి. అలా ఐతేనే ఆ విషయం చెబుతాను అన్నాడు మొదటి రైతు.

'సరే'! ఈ విషయం మనందరికీ సంబంధించింది కాబట్టి నువ్వెట్లా చెబితే అలా చెయ్యటానికి మేము సిద్ధం. అన్నాడు రైతు.

అంతలో ఆకాశంలో ఉరుములు,మెరుపులు మొదలయ్యాయి.

తొందరగా చెప్పు. ప్రళయం ముంచుకొచ్చేలా వుంది అని నలుగురూ మొదటి రైతును తొందర పెట్టారు

ఇప్పుడు ఈ వృక్షం అటువేపు వున్న చిన్నపొలాన్ని చూశారు కదా, అన్నాడు. నలుగురు రైతులు చూశాం, అన్నారు.

అక్కడ పొలం మధ్యలో ఒక చెట్టువుంది కదా! మనలో ఒక్కొక్కరూ యిక్కడి నించీ పరిగెట్టుకుంటూ వెళ్ళి ఆ చెట్టు మొదల్ని తాకి మళ్ళీ పరిగెత్తుకుంటూ యిక్కడికి రావాలి. ఎవరి మీద పిడుగు పడుతుందో అతను చనిపోతాడు. తక్కిన నలుగురూ క్షేమంగా బతికిపోతారు అన్నాడు.

ఆ పథకానికి అందరూ ఆమోదం తెలిపారు. మొదట పరిగెత్తే వంతు వచ్చిన రైతు ముఖం పేలవంగా మారిపోయింది. కాళ్ళు వొణికాయి. ఆకాశంలో మెరుపులు మెరుస్తున్నాయి. అతను దాదాపు స్పృహ కోల్పోయినంత పనిచేసి మళ్ళీ నిలదొక్కుకుని ధైర్యం కూడదీసుకుని ఒక్కసారిగా మెరుపు వేగంతో పరిగెత్తి పొలంలోని చెట్టు మొదల్ని తాకి తిరిగి వచ్చాడు.

తరువాతి ముగ్గురూ అట్లాగే పరిగెత్తి చెట్టు మొదలు తాకి తిరిగి వచ్చారు. నలుగురూ ఆనందంతో వూపిరి పీల్చుకున్నారు. దేవుడి దయవల్ల చావు నించీ బయట పడిపోయి నందుకు సంబరపడిపోయారు.

ఇప్పుడు ఐదో రైతు వంతు వచ్చింది. అప్పటికే అతను నీరసించాడు. సగం చచ్చిపోయాడు. ఎందుకంటే నలుగురు వెళ్ళి సురక్షితంగా తిరిగి వచ్చారు. అంటే మిగిలింది తను ఒక్కడే. తనకు మరణం రాసిపెట్టివుందని తేలిపోయింది. దాంతో అతను బాగా దిగులు పడిపోయాడు. అట్లాగే నీరసంగా పరిగెత్తుకుంటూ పొలంలోని చెట్టుదగ్గరకు వెళ్ళి దాన్ని తాకి తిరిగి వస్తు న్నాడు. కానీ వర్షపు నీళ్ళతో పొలం బాగా మెత్తబడిపోయింది. అతని కాళ్ళు బురదలో కూరుకుపోయాయి, కాలు తీసి కాలు వేయలేకపోతున్నాడు. మిత్రులు రా!రా! అని అరుస్తున్నారు.

కానీ కాళ్ళు తీసి అడుగువేయాలంటే గగనంగా వుంది. దాదాపు పొలంలోని చెట్టును దాటి పది అడుగులు మాత్రమే వచ్చాడు. తనమిత్రులున్న పిప్పిళ్ళ చెట్టు దగ్గరికి చేరాలంటే యింకా వందఅడుగుల పైన దూరంవుంది.

అంతలో చూస్తూవుండగానే భయంకరమైన శబ్దంతో పిడుగు పడింది. ఆకాశం వెలిగిపోయింది.

నీరసపడిన ఐదో రైతు తనపని అయిపోయిందనుకున్నాడు. పొగ ఆకాశానికి లేచింది. ఎదురుగా వున్న పిప్పిళ్ళ చెట్టు తన నలుగురు మిత్రులు లేరు. అక్కడ పెద్దగోయివుంది.

తను బతికినందుకు కాదు, తన మిత్రులు చనిపోయినందుకు రైతు కన్నీరు మున్నీరయ్యాడు.

# 3 ఎవరు తవ్విన గోతిలో వాళ్ళే

ఠాకూర్ ఆ గ్రామ పెద్ద సంపన్నుడు కానీ దౌర్జన్యంతో అందరి మీదా అధికారం చెలాయించేవాడు. అందరూ అతనంటే భయపడేవాళ్ళు. యితరుల పొలాల్ని ఆక్రమించుకునేవాడు. అధికారం చెలాయించేవాడు.

ఆ వూళ్ళో ధనపతి అన్న వ్యాపారస్థుడువుండేవాడు. వ్యాపారంలో బాగానే సంపాదించాడు. యితరులకు అప్పుయిచ్చేవాడు. మరీ ఎక్కువగా కాకున్నా కొద్దిగా వడ్డీ తీసుకునేవాడు.

ఠాకూర్ కన్ను ధనపతి మీద పడింది. ఎట్లాగయినా అతన్నించీ డబ్బు తీసుకుని యివ్వకుండా ఎగగొట్టాలని నిర్ణయించుకున్నాడు. ధనపతి తెలివైనవాడే. వీలయినంత మేరకు ఠాకూర్ కంటపడకుండా తప్పించుకు తిరిగేవాడు.

కానీ సమయం వచ్చింది. ఠాకూర్ ధనపతికి కబురు పంపాడు. ధనపతి మనసులో వూహించాడు. ఏదో ధనానికి సంబంధించిన లావాదేవీనే  అని అనుకున్నాడు.

ఠాకూర్ ధనపతిని చూసి, నాకు చాలా అవసరమొచ్చింది. కొద్ది కాలంలోనే తీరుస్తాను. వెయ్యిరూపాయలు కావాలి అన్నాడు. ఆ రోజుల్లో వెయ్యిరూపాయలంటే అవి ఈరోజుల్లోని లక్షలతో సమానం.

మొత్తానికి ఠాకూర్ చేతికి చిక్కానే అని ధనపతి మనసులో అనుకున్నాడు. పైగా ఠాకూర్ ఆ వూరు పెద్ద. దౌర్జన్యం చెయ్యగలిగిన సమర్థుడు. కానీ చూద్దాం అతను తిరిగి యిచ్చే వుద్దేశంతో ఈ డబ్బు అడగడం లేదు కానీ అతని దగ్గర నించి ఎట్టి పరిస్థితుల్లోనైనా నా డబ్బును రాబడతాను, చూద్దాం, అని అనుకుని మారుమాట్లాడకుండా ధనపతి వెయ్యిరూపాయలు ఠాకూర్‌కు యిచ్చి పత్రం రాసుకుని యిద్దరి సాక్షి సంతకాలు కూడా పెట్టించాడు.

ఈ సాక్షులు నన్నేం చేస్తారులే అనుకుని తర్వాత తీర్చేస్తానని హామీయిచ్చాడు. మంచిదని ధనపతి సెలవు తీసుకున్నాడు మొత్తానికి ధనపతి తన చేతిలో చిక్కాడని ఠాకూర్ అనుకున్నాడు. ఎట్లాగయినా తనడబ్బులు తిరిగి రాబట్టుకోవాలి అని ధనపతి

అనుకున్నాడు.

చూస్తూవుండగానే సంవత్సరం రోజులు గడిచిపోయాయి. ఈ సంవత్సరం రోజులు ఠాకూర్ వులుకూ పలుకూ లేదు. ధనపతి ఆ ప్రసక్తి లేకుండా సంవత్సరం రోజులు మౌనంగా వున్నాడు. సమయం కోసం వేచి చూశాడు.

ఆ వూళ్ళో వసంతోత్సవం ఘనంగా జరుపుతారు. అందరూ కలిసి విందులు వినోదాలతో కాలక్షేపం చేస్తారు. సాయంత్రం అందరూ మైదానంలో చేరి ఆటపాటలో తేలియాడతారు. ఆట్లా ఆ సాయంత్రం అందరూ మైదానంలో సమావేశమయ్యారు. వూరి పెద్ద గనుక ఠాకూర్ గంభీరంగా రంగప్రవేశం చేశాడు.

ఠాకూర్ గారూ! నాకు యివ్వాల్సిన వెయ్యిరూపాయల గురించి మీకు గుర్తుచేద్దా మనుకుని వచ్చాను అన్నాడు. ఠాకూర్ నిర్భయంగా ధనపతీ! నీకు గుర్తుందయ్యా! కానీ యిపుడు అందరూ ఆనందంతో మునిగి తేలుతున్నారు. యిది సందర్భం కాదు. ఐనా చెబుతున్నా నెల చివరికల్లా నీకు అణాపైసలతో లెక్కకట్టి నీ అప్పు తీరుస్తా. సరేనా? అన్నాడు.

ధనపతి  మౌనంగా తలవూపి నిష్క్రమించాడు. కానీ ఠాకూర్ మాటలపై అతనికి వీసమెత్తు కూడా విశ్వాసం లేదు. తన డబ్బు ఎగగొట్టాలనే ఠాకూర్ నిర్ణయించుకున్నాడని ధనపతి అనుకున్నాడు. ఐనా తనూ వదిలే రకం కాదని ఎట్లాగయినా రాబట్టు తానని ధీమాతో వున్నాడు.

ఠాకూర్ పెట్టిన గడువు తీరిపోయింది. ధనపతి ఆగ్రహం తీవ్రస్థాయికి చేరింది. గ్రామ పెద్ద అయినంత మాత్రాన అంత మోసం చేస్తే తనూ వదిలి పెట్టనని నిశ్చయించు కున్నాడు సరాసరి ఠాకూర్ యింటికే బయల్దేరాడు.

ఠాకూర్ స్నేహితుల్తో కూచుని సరదాగా కబుర్లు చెబుతున్నాడు. దూరం నించే ధనపతి రాకను చూశాడు. ఐనా నిర్లక్ష్యంగా మిత్రుల్తో మాటల్లో మునిగిపోయాడు.

ఠాకూర్ తనని చూసికూడా పట్టించుకోకపోవడంతో ధనపతి అహం దెబ్బతినింది. ఐనా ఈరోజు అటో యిటో తేల్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. సరాసరి ఠాకూర్ దగ్గరికి వచ్చి ఠాకూర్ మాట్లాడడానికి కూడా అవకాశ మివ్వకుండా మొదలుపెట్టాడు.

'ఠాకూర్' నాదగ్గర అప్పుచేసి సంవత్సరం దాటింది. ఎప్పుడడిగినా తప్పించుకుంటూనే వున్నావు. యిప్పటిదాకా ఎవరి ముందు నా అప్పు గురించి నిన్ను అడగలేదు. కానీ ఇప్పుడు తప్పలేదు. ఎవరు వున్నా, లేకున్నా అడగాలనే వచ్చాను అన్నాడు.

మిత్రుల ముందు ధనపతి అలా నిలదీసేసరికి ఠాకూర్ కోపం కట్టలు తెంచుకుంది. ఆగ్రహంతో కళ్ళు ఎరబ్రడ్డాయి. కాని అప్పుడు ఏంచేసినా మిత్రుల ముందు పరువుపోతుంది. అందుకని కోపాన్ని నిగ్రహించుకున్నాడు.

'ధనపతీ' ఆలస్యమయిన మాట నిజమే. ఎట్టి పరిస్థితుల్లోనూ రేపు సాయంత్రం మీ యింటికి వచ్చి అణాపైసలతో సహ యిస్తాను అన్నాడు. ధనపతి మారు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. మొత్తానికి ఠాకూర్‌లో చలనం కలిగించానన్న సంతృప్తి కలిగింది. అదే సమయంలో ఈ ఠాకూర్ ప్రతీకారం తీర్చుకోకుండా వుంటాడా? నా జాగ్రత్తలో నేను వుండాలి' అనుకున్నాడు.

ఠాకూర్‌కు మిత్రుల ముందు తలకొట్టేసినట్లయింది. ధనపతి అప్పుతీర్చడం కాదు, అతన్ని అంతం చెయ్యాలనే నిశ్చయానికి వచ్చాడు. మరుసటి రోజు ధనపతి యింటికి వెళ్ళలేదు. అతను వస్తాడని ధనపతి కూడా అనుకోలేదు.

మూడు రోజులు గడిచిపోయాయి. ధనపతి కదలికల్ని ఠాకూర్ గమనిస్తున్నాడు. ధనపతి ఏదో పనిమీద పక్కవూరికి వెళుతున్నట్లు తెలిసింది. ఠాకూర్ గుర్రమెక్కి కత్తి తీసుకుని బయల్దేరాడు.

శబ్దం విని దారిలో నడుస్తున్న ధనపతి తిరిగి చూశాడు. ఠాకూర్ కత్తి ఝుళిపిస్తూ గుర్రం మీద వచ్చి ధనపతి ముందు నిలిచి నిన్ను చంపేస్తానన్నాడు.

ఈ హఠాత్ పరిణామానికి క్షణకాలం బిత్తరపోయినా మళ్ళీ మనసును అదుపు చేసుకుని ధైర్యం తెచ్చుకున్నాడు.

'ఠాకూర్' నన్ను చంపు నాకు అభ్యంతరం లేదు. నువ్వు నాకు అప్పువున్న సంగతి వూరంతటికీ తెలుసు, పైగా నాకు ఎట్లాంటి ప్రమాదం జరిగినా దానికి నువ్వే కారణమనీ ఒక పత్రంలో రాసి నా భార్య దగ్గర యిచ్చి అవసరమయినప్పుడు న్యాయాధికారికి యివ్వమని చెప్పాను' అన్నాడు. దాంతో కొంత వెనక్కి తగ్గిన ఠాకూర్ 'ఐతే నీ ముక్కు కోస్తాను. అని ముందుకొచ్చాడు. అనుకున్నంత పనిచేస్తాడని భయపడిన ధనపతి 'ఠాకూర్' నువ్వు నాకు అప్పు తిరిగి చెల్లించినట్లు పత్రం రాయిస్తే నీకు అభ్యంతరం లేదు కదా! అన్నాడు ఠాకూర్ సరేనన్నాడు.

ధనపతి పత్రం రాస్తూ 'ఠాకూర్' సాక్షి తప్పనిసరి యిక్కడ నువ్వు నేను తప్ప ఎవరం లేము. దూరంగా కనిపిస్తున్న మర్రిచెట్టును సాక్షిగా చేరిస్తే అభ్యంతరం లేదు కదా! అన్నాడు. ఠాకూర్ మొదట సందేహించినా సరే నన్నాడు.

వ్యవహారం పూర్తయింది. విజయగర్వంతో ఠాకూర్ వెళ్ళి పోయాడు. ధనపతి సరాసరి న్యాయాధికారి దగ్గరకు వెళ్ళి జరిగిన సంగతి వివరించాడు. న్యాయాధికారి ఠాకూర్‌ని పిలిపించాడు.

అప్పు పూర్వాపరాలు వివరించాలన్నాడు. ధనపతి ఠాకూర్ తనపై చేసిన దౌర్జన్యం చెప్పాడు. తనచేత బలవంతంగా పత్రం రాయించుకోవడం చెప్పాడు. మనుషులు కాకుండా చెట్టు సాక్షిగా వుండడం అన్నది ఎట్లా వీలవుతుంది? అని న్యాయాధికారి అన్నాడు.

ఠాకూర్‌కు ఏం చెప్పాలో తోచలేదు. అప్పటి దాకా ఠాకూర్ దౌర్జన్యంతో విసిగిపోయిన గ్రామస్తులంతా న్యాయాధికారి దగ్గరకు వచ్చి తమ బాధలు చెప్పారు.

న్యాయాధికారి పరిస్థితినంతా గ్రహించి ఠాకూర్ ఆస్తిని ప్రభుత్వ పరం చేసి, ధనపతి అప్పుకు తగిన ధనాన్ని యిప్పించి ఠాకూర్‌ని జైల్లో వేశారు.

గ్రామస్థులతో కలిసి ధనపతి ప్రశాంతంగా యింటికి వెళ్ళాడు.

# 4 వరం

సేట్ మురళీలాల్ సంపన్నుడు. కానీ లోభి. అతని దగ్గర ఎంతో బంగారం, వెండివున్నాయి. బంగారాన్ని యిటుకలు చేసి భద్రపరిచాడు. ఆ చుట్టు పక్కల వూళ్ళలో అతన్ని మించిన ధనవంతుడు లేడు. యింతవున్నా అతను తృప్తిగా కడుపునిండుగా అన్నం తిని ఎరగడు. అతని లోభిగుణం కారణంగా ఇంట్లో వాళ్ళు కూడా అర్థాకలితో వుండే వాళ్ళు. భోజనం మంచిది తినాలంటే డబ్బు ఖర్చవుతుంది. డబ్బు ఖర్చుకావడం సేటుకు యిష్టముండదు. కాబట్టి కుటుంబం ఆకలితో అల్లాడేది.

సేట్‌మురళీలాల్‌కు మనవడు పుట్టాడు. ఇంటిల్లిపాదీ సంతోషంతో మునిగిపోయారు. సేట్‌మురళీలాల్ ఒక్కడే దిగులు పడ్డాడు. ఆనందం బదులు అతన్లో ఆగ్రహం ఎక్కువయింది. రాత్రంతా నిద్రపోలేదు,అతని పరిస్థితి గమనించి భార్య మీలాంటి కోటీశ్వరుడుకి మనవడు పుట్టాడు. వారసుడు పుట్టాడు. మీరు వూరంతా అబ్బురపోయేట్లు సంబరాలు జరపాల్సింది పోయి ఎందుకు దిగులుగా, కోపంగా వున్నారు? అంది.

సేటు! ఇన్నేళ్ళూ మనింట్లో ఇద్దరు సంపాదిస్తే నలుగురు. తింటున్నారు. అదనంగా యింట్లోకి యింకో వ్యక్తి వచ్చాడు. యిట్లాంటప్పుడు బాధపడాల్సింది పోయి సంతోషించమంటావా? అన్నాడు.

భార్య ఛీ!ఛీ!యింత సంపద ఏంచేసుకుంటారు? యిట్లాంటి సమయంలో ఖర్చుపెట్టడానికి తప్ప డబ్బు ఎందుకు? అంటూ కన్నీళ్ళు పెట్టుకుంది.

నన్ను నిద్రపోనివ్వు విసిగించకు అన్నాడు సేటు. నువ్వు హృదయం లేని రాక్షసుడివి అంటూ భార్య వెళ్ళిపోయింది.

తెల్లవారింది సేటు కోడల్ని పిలిచి కోడలా!ఇప్పటి పరిస్థితిలో అదనంగా సంపాదించాలి. యింట్లోకి కొత్త వ్యక్తి వచ్చాడు. కాబట్టి నేను దూర దేశం వెళ్ళి సంపాదించాలనుకుంటున్నాను. మీ అత్తగారు నాతో మాట్లాడ్డానికే ఒప్పుకోవడం లేదు. నీ అభిప్రాయంచెప్పు. నువ్వు తెలివైనదానివి కదా! అన్నాడు.

కోడలు మీకు చెప్పడానికి నేనెంతదాన్ని. పైగా మీరు ప్రయాణానికి సిద్ధపడ్డారు.

నాది ఒకటే కోరిక మీకు ప్రయాణంలో తినడానికి నేను రొట్టెలు సిద్ధం చేసి యిస్తాను అందుకు నన్ను అనుమతించండి అంది. అతను అంగీకరించాడు. కోడలు రొట్టెలు చేసి వాటికి దట్టంగా వెన్న చక్కెర అద్ది మూట కట్టి యిచ్చింది. తియ్యటి నీళ్ళని ఒక బాటిల్‌లో నింపి యిచ్చింది. సేటు కొడుకుతో వ్యాపారాన్ని జాగ్రతగా నడపమని, యింటిని కనిపెట్టి వుండమని పదేపదే హెచ్చరించి బయల్దేరాడు.

సేటు ఎన్నో మైళ్ళు నడిచాడు. అతని జీవితంలో అంత దూరం అతను నడిచి ఎరగడే అలసిపోయాడు. ఒక చెట్టు దగ్గర ఆగాడు. దాహమే స్తోంది. మొదట రొట్టెలు తినాలా? నీళ్ళుతాగాలా? అన్న ఆలోచనలో పడ్డాడు. సరే మొదట ఒక గుక్క నీళ్ళు తాగుదామని బాటిల్‌లో నించీ ఒక గుక్క నీళ్లు తాగి అవి తియ్యగా వుండడం చూసి నాకోడలు యిల్లు గుల్ల చేసేట్టుంది. నీళ్ళలో చక్కెర కలిసింది అనుకుని నీళ్ళు తాగడం ఆపి రొట్టెల మూట విప్పాడు. ఒక రొట్టె ముక్కకొరికి దానికి వెన్న చక్కరవుండడం చూసి గుండెలు బాదుకున్నాడు. కోడలు ఎందుకిలా చేసింది. నా ఆస్తిని సర్వనాశనం చేసేలా వుంది. అనుకుని ఆందోళనకు లోనయ్యాడు. విపరీతమయిన కోపం వచ్చింది. చేతిలో రొట్టెను చూసి కాకులు అరవడం మొదలుపెట్టాయి. ఆ కోపంలో రొట్టెతో వాటిని తరమబోతే రొట్టె చెయ్యి జారి పక్కనే వున్న ఒక పుట్ట మీద పడి నీళ్లు పుట్టలోకి వెళ్ళాయి.

అంతలో బుసకొడుతూ ఒకపాము పుట్టలోంచీ బయటకు వచ్చింది. దాన్ని చూసి భయపడి సేటు పరుగుతీశాడు. పాము వెంబడించింది. సేటు పరిగెత్తి పరిగెత్తి అలసిపోయి కింద పడిపోయాడు. పాము అతని పైకి పాకింది. తన పని అయిపోయిందని సేటు కళ్ళు మూసుకున్నాడు.

‘సేటుగారూ’ కళ్ళు తెరవండి నేను మీకు వరమివ్వాలని వచ్చాను, అన్న స్వరం వినిపించింది. సేటు కళ్ళు తెరిచి చూస్తే ఎదురుగా అందమైన యువకుడు వున్నాడు. ‘ఎవరు నువ్వు’ అన్నాడు సేటు. ఆ యువకుడు, నేను ఆదిశేషుణ్ణి. నేను దాహంతో అల్లాడుతూ వుంటే నా దాహం తీర్చావు. నీకు ఏం వరం కావాలో కోరుకో అన్నాడు సేటు నాకు డబ్బు సంపాదించడం, సంపాదించిన డబ్బును దాచుకోవడం, అంతకు మించి నాకు కోరిక లేదు, నీ దారంటే నువ్వు వెళ్ళు అన్నాడు ఆదిశేషుడు. అలాకాదు, నేను వరం యిస్తూ వుంటే నువ్వు కోరక తప్పదు, కోరి తీరాలి ,అన్నాడు.

సేటు, యిదెక్కడి నిర్బంధమయ్యా బాబూ, సరే నాకు తెలీదు కానీ మా కోడలు తెలివైంది. ఆమెను అడుగుదాం పదా అన్నాడు. యిద్దరూ బయల్దేరారు. ఇంటికి వెళు

తూనే అందరూ ఆశ్చర్యంగా రెండో వ్యక్తిని చూశారు. సేటు జరిగింది చెప్పాడు. సేటు భార్య సంతోషంతో, అట్లా అయితే కావలసినంత బంగారం ధనం, వజ్రాలు కోరండి. అప్పుడు మీరు యిల్లు వదిలి సంపాదన కోసం దేశాల్ని పట్టి వెళ్ళే శ్రమ వుండదు కదా! అంది.

సేటు, పిచ్చిదానా! అలా అయితే సంపాదించడంలో వుండే మజా కోల్పోతాను కదా! అన్నాడు. కోడల్ని చూసి నువ్వు చెప్పమ్మా 'అన్నాడు కోడలు' నేనొకటి చెబుతాను. కానీ మీరు కాదనకూడదు అంది సేటు. తప్పకుండా నువ్వు చెప్పినట్లే చేస్తాను అన్నాడు. కోడలు మామగారూ! మీరు మీ సంపదకు అధికారిగా వుండాలని ఆదిశేషుణ్ణి కోరండి అంది. ఆ మాటలకు సేటు పగల బడి నవ్వి, యిదేం కోరిక కోరమంటావు. నా సంపదకు నేనే అధికారిని కదా! అన్నాడు.

మామగారూ! మీ సంపదపై మీరు అధికారి కారు. మీ సంపదే మీ పై అధికారం చెలాయిస్తోంది. అవసరమయినప్పుడు మీ సంపదను మీరు ఖర్చు పెట్టలేకపోతున్నారు. మీ సంపద మీకు, యితరులకూ ఉపయోగపడటం లేదు కాబట్టి మీరు సంపదపై అధికారి కావాలని కోరిక కోరండి అంది.

ఆదిశేషుడు యిప్పటిదాకా నేను ఎన్నో కోరికలు తీర్చాను, వరాలిచ్చాను కానీ యిట్లాంటి వరం యిప్పటిదాకా యివ్వలేదు, అన్నాడు సేటుకు అంతా అయోమయమని పించింది. సరే! మా కోడలు చెప్పినట్లు నా సంపదపై నన్ను అధికారిని చేయండి, అన్నాడు.

ఆదిశేషుడు, తథాస్తు అని అదృశ్యమయిపోయాడు. క్రమంగా సేటులో మార్పు వచ్చింది. ఒకరోజు అతను కుటుంబాన్ని సమావేశపరిచి, నా పొలాల్లో పుష్కలంగా పంటలు పండాయి. మన ధాన్యాగారాలు నిండాయి. మనకు కావలసినంత ధనముంది. వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లుతున్నాయి. యిదంతా మనం ఏం చేసుకుంటాం. యివన్నీ పేదప్రజలకు పంచి పెట్టండి అన్నాడు.

ఇంటిల్లిపాదీ ఎంతో సంతోషించారు. ఎంత యిచ్చినా తరగని సంపదతో ఆ యిల్లు కళకళలాడింది.

# 5

# 6 పాయసంపై కోరిక

అజయ్ మంచివాడు సిగ్గరి. పైగా అతనికి రేచీకటి. కానీ ఆ విషయం ఎవరితోనైనా చెప్పడానికి మొహమాటం. కానీ మొత్తానికి అట్లాగే కాలం నెట్టుకొస్తున్నాడు.

ఒక రోజు అజయ్ మిత్రుడు ఒక విందు ఏర్పాటు చేశాడు. విందుకు అజయ్‌ని ఆహ్వానించాడు. చీకటిపడితే యిబ్బంది గనుక అజయ్ ముందుగానే మిత్రుని యింటికి చేరుకున్నాడు.

అజయ్‌కి బాగా ఆకలిగానే వుంది. రుచిగా భోంచేయాలని వుంది. మిత్రుని పక్కనే కూచున్నాడు. మిత్రుని భార్య అన్నీ వడ్డించింది. మొహమాటంగానే తిన్నాడు. ఏది వడ్డించినా చాలుచాలు అనేవాడు. నిజంగానే అక్కర్లేదనుకుని ఆ మిత్రుని భార్య వడ్డించేదికాదు. ఆమె పక్కవాళ్ళకి వడ్డించడానికి వెళ్ళినపుడు యింకకొంత వడ్డిస్తే బావుండేదనుకునేవాడు.

భోజనాలు పూర్తయ్యాకా పాయసం వడ్డన మొదలయింది.ఆకుల్లోనే వడ్డించిందామె. అజయ్ దగ్గరకి వచ్చేసరికి ఎప్పట్లాగే వద్దన్నాడు. ఆమె వడ్డించలేదు. గరిటతో పాయసం వడ్డించబోయిందల్లా ఆగిపోయింది. ఐతే పాయసం రెండుచుక్కలు ఆకులో పడింది. నిజానికి అజయ్‌కు పాయసమంటే ప్రాణం. మొహమాటం పాయసం తినకుండా చేసింది. అప్పటికే చీకటి పడింది. ఆకులో చేయి పెడితే పడిన రెండు చుక్కలపాయసం వేళ్ళకు తగిలింది. ఆ వేళ్ళు నోట్లో పెట్టుకున్నాడు. పాయసం మధురంగా వుంది. తన దురదృష్టానికి తన్నే తిట్టుకున్నాడు.

భోజనాలు పూర్తయ్యాకా మిత్రుని గదిలోనే పడుకున్నాము కానీ నిద్ర పట్టలేదు. మనసంతా పాయసమే నిండివుంది. పాయసం నిద్రపట్ట నివ్వలేదు మొహమాటాన్ని పక్కనపెట్టి మిత్రున్ని నిద్రలేపాడు. మిత్రుడు ఏమిటన్నాడు. 'నాకు పాయసమంటే ప్రాణం'కానీ మొహమాటం వల్ల మీ ఆవిడ వడ్డిస్తున్నా వద్దన్నాను. యిప్పుడు తినకుంటే నాకు నిద్రపట్టేట్లు లేదు. ఎలా! అన్నాడు.

మిత్రుడు నవ్వి నన్ను తెచ్చివ్వమంటావా! అన్నాడు అజయ్, వద్దు. ఎక్కడవుందో చెప్పు నేనే వెళ్ళి తీసుకుంటా అన్నాడు మిత్రుడు, పక్కగదిలో వుట్టిమీద వుంది అన్నాడు. అజయ్ లేచి గదిలో తడుముకుంటూ పక్కగదిలోకి వెళ్ళాడు. మిత్రుడు అటు తిరిగి

నిద్రలోకి జారుకున్నాడు.

అజయ్ చీకట్లో తడిమి మొత్తానికి వుట్టిని అందుకున్నాడు. కానీ అది అందుకునేలోగా పాయసమంతా పాత్రలో నించి వొలికి తలమీద పడింది. నాలుకతో రుచి చూశాడు. ఏం చెయ్యాలో తోచలేదు. ఆ శబ్దానికి దగ్గరే పడుకున్న మిత్రుని తండ్రి, ఎవరది! అన్నాడు.

అజయ్ కదలకుండా వుండిపోయాడు. మిత్రుని తండ్రి పిల్లి అనుకుని పక్కకు తిరిగి పడుకున్నాడు.

పాయసంతో ఒళ్ళంతా తడిచిపోయింది. అజయ్‌కి బాత్‌రూంకు వెళ్ళి స్నానం చేస్తే శబ్దమొచ్చి అందరూ లేస్తారని భయమేసింది.ఏం చెయ్యాలో తోచలేదు. మిత్రుని గదికి వెళ్ళి పడుకుంటే ఆ వాసనకు మిత్రుడు లేస్తాడు. పై గా తడిబట్టలు మెల్లగా కదిలి గోడపట్టుకుని బయటపడ్డాడు. బయట పశువుల కొట్టం వుంది. అందులో గొర్రెలున్నాయి. తడిమితే అక్కడ గోనెసంచి తగిలింది. చలిగావుంది గోనెసంచిలోకి దూరె ముడుచుకు పడుకున్నాడు.

అర్థరాత్రి యిద్దరు దొంగలు పశువుల కొట్టంలోకి వచ్చారు, మొదటి దొంగ అదృష్టవశాత్తు ఈ రోజు మనకు ధనం, వజ్రాలు, నగలు, దొరికాయి. ఈ సంచి నువ్వు పట్టుకో నేనొక గొర్రెను పట్టుకుంటాను.  మనం ఈ శుభ సందర్భంలో అమ్మవారికి గొర్రెని బలియిద్దాం అని గాఢమయిన చీకట్లో తడిమాడు. గోనె సంచిలోని అజయ్ తగిలాడు అదే గొర్రె అనుకుని ఆ సంచిని పైకి ఎత్తుకున్నాడు ఇద్దరు దొంగలు బయల్దేరారు. అజయ్ దొంగలమాటలు విన్నాడు,ప్రాణభయం తో వణికిపోయాడు. పాయసం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకున్న దురదృష్ట వంతుణ్ణి అనుకున్నాడు.

దొంగలు ఈరోజు మనం పండగ చేసుకొవాలి బాగా తాగి, బాగా తినాలి ఎందుకంటే యీ డబ్బు నగలు ఈ గొర్రె ఎట్లాంటి యిబ్బంది లేకుండా మనకు అందాయి. యిదంతా అమ్మవారి దయ. గుడికి వెళ్ళి అమ్మవారికి ఈ గొర్రెను బలియిచ్చాకా గానీ మనకు మనశాంతి వుండదు అనుకుంటూ పోతున్నారు.

సంచిలోని అజయ్, నా జీవితం యింత అర్థాంతరంగా ముగిసిపోతుందని నేను కలలో కూడా అనుకోలేదు. నా మొహమాటం, పాయసం పట్ల నా కోరిక నన్నిలా దిక్కులేని చావు చచ్చేలా చేశాయి అని కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

దొంగలు చీకట్లో అమ్మవారి ఆలయం దగ్గరకు చేరారు. సంచుల్ని దించి అజయ్

కూచున్న సంచిని తాకేంతలో 'బాబూ' నేను గొర్రెను కాను, మనిషిని అన్నాడు.

హఠాత్తుగా జరిగిన ఈ సంఘటనకు దొంగలు బిత్తరపోయారు, మొదటిదొంగ, నేను గొర్రెను తెస్తే యిది మనిషిగా మారిపోయింది. ఇది దయ్యం. యిది మనిద్దర్నీ తినేస్తుంది, బతికివుంటే బలుసాకు తినవచ్చు పారిపోదాం పదా అని నగలసంచిని కూడా అక్కడ పడేసి పరుగు లంఘించుకున్నారు.

అనుకోని సంఘటనకు అజయ్ ఆశ్చర్యపోయాడు. తను క్షేమంగా వుండడం, పైగా యిన్ని నగలు, డబ్బు తన ముందు వుండడం వుహకు కూడా అందలేదు.

వుదయాన్నే ఆ నగలు, డబ్బు తీసుకుని మిత్రుని దగ్గరకు వెళ్ళి జరిగిన సంగతి చెప్పాడు. మిత్రునితో తనకు దొరికిన సంపదను పంచుకున్నాడు.

# 7 చేసుకున్న వాడికి చేసుకున్నంత

భోలారాం రైతు రెండు గదుల యిల్లు. ఇంటిని శుభ్రంగా వుంచుకునేవాడు. తండ్రి యిచ్చిన రెండెకరాల భూమిలో శ్రమపడి పంటలు పండించేవాడు. పంటలు లేని కాలంలో బండి మీద ఎండుగడ్డిని తీసుకెళ్ళి సంతలో అమ్మేవాడు. గడ్డి అమ్మడం వల్ల చాలా తక్కువ డబ్బు వచ్చినా ఎంతో కొంత వచ్చినట్లే కదా! వూరికే కూచోడం కన్నా ఏదో పనిచెయ్యడం మంచిది కదా! అనుకునేవాడు. అతను శ్రమ జీవి ధర్మబద్ధంగా జీవించేవాడు. దురాశపరుడు కాదు. ప్రశాంత జీవితాన్ని యిష్టపడేవాడు.

ఒకరోజు బండిలో ఎండుగడ్డి నింపుకుని సంతకు బయలుదేరాడు. దారిలో ఒక వ్యాపారస్థుడు ఎదురయ్యాడు. ఆ వ్యాపారస్థుడు మోసగాడు. అమాయకుల్ని బుట్టలో వేసే తెలివి తేటలున్నవాడు. భోలారాం ముఖకవళికల్ని బట్టి అతని అమాయకత్వాన్ని పసిగట్టాడు.

బండిలో నిండిన గడ్డిని చూశాడు బండి ఎంతయ్యా అన్నాడు. 'స్వామీ'ధరలు మీరు తెలియనిది కావు. ఈ వేసవిలో గడ్డి ధర కూడా మీకు తెలుసు. ఏడురూపాయలకయితే యిస్తా! అన్నాడు భోలారం. వద్దు వద్దు వెళ్ళు' అన్నాడు వ్యాపారస్థుడు. భోలారాం బండిని కదిలించాడు. మళ్ళీ వ్యాపారస్థుడు బండి ముందుకు వచ్చి చివరిసారిగా అడుగుతున్నా బండి గడ్డి ధర ఎంత అన్నాడు.

భోలారాం. నాకు గిట్టు బాటయ్యే ధర నీకు చెప్పాను అన్నాడు. వ్యాపారి సరే యిక్కడే నా యిల్లు  పదా! అన్నాడు. వ్యాపారి యింటి దగ్గర గడ్డి దింపి భోలారాం బండిని కదిలించి బయలుదేర బోయాడు. వ్యాపారి ఆగు!దిగు! నేను బేరమాడింది 'బండిగడ్డి' అంటే గడ్డి ఒక్కటే కాదు, బండి కూడా కాబట్టి నీ పశువుల్తో బాటు, బండిని కూడా యిక్కడే వదలి వెళ్లు అన్నాడు. భోలారాం హతాశుడయ్యాడు. ఏమిటీ తిరకాసు అనుకున్నాడు. ఇది అన్యాయం ఎక్కడైనా యిలా చేస్తారా? అన్నాడు. నేను చెప్పిన దానికి నువ్వు ఒప్పుకున్నావు. దిగు అని మనుషుల్ని పిలిచి ఎద్దుల్ని బండిని లాక్కుని భోలారాంని బలవంతంగా దింపించాడు. భోలారాంకు ఏం చెయ్యాలో తోచలేదు.

దిగులుగా యింటికి వెళ్ళి జరిగింది కొడుకుతో చెప్పాడు. తీవ్ర ఆగ్రహంతో

గొడవ పడదామని అనుకున్న కొడుకు ఆలోచనలో పడి మోసాన్ని మోసంతోనే జయించాలి అనుకున్నాడు.

ఆలోచించి పక్కింటి వ్యక్తి దగ్గర ఎద్దుల్ని బండిని తీసుకొని మరుసటి రోజు గడ్డి నింపుకుని భోలారాం కొడుకు వ్యాపారి యింటి ముందుగా వెళ్ళాడు.

అన్యాయం చేసే వాడికి పశ్చాత్తాపముండదు. మళ్ళీ మళ్ళీ చెయ్యాలనే అనుకుంటూ వుంటాడు మళ్ళీ యింకో గడ్డి బండి కనిపించేసరికి మళ్ళీ ఆశ కలిగింది.

ఎంతయ్యా! గడ్డి బండి ఎంత!అని అడిగాడు భోలారాం కొడుకు. ఎంత స్వామీ! నేనేమీ ఎక్కువ ఆశించలేదు. పసివాడు గుప్పిట్లో ఎన్ని రూకలు  పడితే అన్ని చాలు అన్నాడు. ఆశపడిన వాడికి విచక్షణ వుండదు. వ్యాపారి నిజంగానా? అన్నాడు నిజం స్వామీ అన్నాడు భోలారాం కొడుకు.

వెంటనే వ్యాపారి యింట్లోకి పరిగెత్తి తన రెండేళ్ళ కొడుకు తీసుకొచ్చి వాడి చేతిలో రెండు రూపాయలు పెడితే పసివాడి చేతిలో అవి సరిపోయాయి. ఆ రెండురూపాయలు ఇవ్వబోయాడు. భోలారాం కొడుకు కత్తి దూసి పసివాడి చేయి పట్టి ఈ చేతిని కూడా నరుక్కు తీసుకుపోతాను 'పసివాడి గుప్పెట్లో రూకలంటే పసివాడి గుప్పిటి కూడా అన్నాడు.

ఆ దెబ్బతో వ్యాపారికి విషయం తెలిసివచ్చింది. పొరపాటయింది నా బిడ్డను వదులు, నీకు ఎంత కావాలన్నా యిస్తాను అన్నాడు. భోలారాం కొడుకు, కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నారు. వెయ్యి రూపాయలు వెంటనే తీసుకురా లేదా! అన్నాడు ఆగ్రహంగా.

చెమటలు కక్కుకుంటూ వ్యాపారి పరిగెట్టి బీరువాలో వెయ్యిరూపాయలు తెచ్చాడు. 'గుడ్డలో చుట్టి నా పాదాల దగ్గర పెట్టు అన్నాడు, భోలారాం కొడుకు వ్యాపారి పెట్టండి.

'చూడు' బుద్ధి కొద్దీ సుఖమన్నారు. చేసుకున్నవారికి చేసుకున్నంత, అన్నారు. నువ్వు చేసిన అన్యాయానికి యిది శిక్ష, అని ఆ వెయ్యి రూపాయలు తీసుకుని వెళ్ళి తండ్రికి యిచ్చి జరిగింది చెప్పాడు.

వ్యాపారికి తగిన బుద్ధి చెప్పావని తండ్రి సంతోషించాడు.

8

# 9

# 10

11

# 12 ముగ్గురు దొంగల వ్యవసాయం

ముగ్గురు దొంగలు వుండేవాళ్ళు. వాళ్ళు కలిసే దొంగతనం చేసేవాళ్ళు, సంపాదించింది ముగ్గురు కలిసే దాచేవాళ్ళు. యిట్లా ఎన్నో ఏళ్ళు గడిచాయి, ఈ మధ్య ఎన్నోమార్లు జైలుకు వెళ్ళడం, తిరిగిరావడం, మళ్ళీ కారాగారం యిలా కాలం సాగింది.

కొన్నాళ్లకు వాళ్ళకు దొంగతనమంటే విసుగుపుట్టింది. అందరితో ఛీకొట్టించుకుంటూ ఆ దొంగబతుకు మానేద్దామనే నిర్ణయానికి వచ్చారు.'ఐతే ఏం చేద్దాం? అన్న ప్రశ్న వచ్చింది.

మొదటి దొంగ, మన గ్రామంలో చూడండి అందరూ వ్యవసాయం చేసుకుంటూ గౌరవంగా బతుకుతున్నారు. ఎవరికీ భయపడకుండా జీవనం గడుపుతున్నారు మనమూ అట్లా జీవిద్దాం అన్నారు.

రెండోదొంగ, ఏమిటి? మనం వ్యవసాయమా! చేయగలమా అన్నాడు మూడో అతను, ఎందుకు చెయ్యలేం పొలం కొందాం. గోధుమలు పండిద్దాం అన్నాడు. మొదటి దొంగ వ్యవసాయం చేద్దాం కానీ అందరూ చేసినట్లు మనం గోధుమల్నే ఎందుకు పండించాలి? యింకేదయినా పండిద్దాం అన్నాడు. వాళ్ళకు వ్యవసాయం చేతకాదు, ఏది ఎక్కడ పండుతుందో ఎలా వస్తుందో కూడా వాళ్ళకు తెలీదు.

రెండో దొంగ, అయితే మనం ఏది పండిస్తున్నామో ఎవరికీ తెలీకూడదు. తెలిస్తే రైతులు అదే పండిస్తే మనకు గిరాకీ వుండదు, ఈ విషయాన్ని రహస్యంగా వుంచుదాం, అన్నాడు.

మొదటి దొంగ, మనకు వుప్పు ఎంతో విలువైంది మనం వుప్పు పంటను వేస్తే ఎలా వుంటుంది? అన్నాడు,

మిత్రుని ఆలోచనెంతో భేషుగ్గా వుందని తక్కిన యిద్దరూ అనుకున్నారు. కానీ ఈ విషయం రహస్యంగా వుంచుతాము. దాచిన డబ్బు తీసి పొలం కొన్నారు, దున్నారు. అదినల్లరేగడి, సారవంతమయిన భూమి. 'ఏ పంటపండిస్తున్నారు' అని చుట్టుపట్ల రైతులు అడిగారు, 'మీకెందుకు? ఏదో పంట పడిస్తాం' అన్నారు. రైతులు దొంగలతో మనకెందుకులే

అని వూరుకున్నారు. వుత్సాహం మాత్రం తగ్గలేదు.

దొంగలు రహస్యంగా బస్తాలలో ఉప్పు తరలించారు. రైతులు దూరం నించి చూస్తున్నారు కానీ అవి ఏమి బస్తాలో అంతుబట్టలేదు.

గింజలు నాటి వాళ్లు రాత్రింబవళ్ళు శ్రమించి ఉప్పు రాళ్లను నాటారు. మట్టి కప్పి పెట్టారు. పంట బ్రహ్మాండంగా పండుతుందని కలలు కన్నారు. రోజులు గడుస్తున్నాయి. ఎక్కడిపొలం అక్కడే వుంది. మొదట దొంగలు నిరాశ పడ్డారు. రెండు నెలలు గడిచిపోయాయి.

చలికాలం వచ్చింది. మంచుపొగ వుదయాన్నే పరిసరాలు కమ్మేసేది. పొలం పై తెల్లటి మంచు బిందువులు పేరుకుని వుండేవి. దొంగలు ఒక ఉదయాన్నే పొలాన్ని చూసి పొంగిపోయారు. తమ కష్టం ఫలించ బోతోందని సంబర పడిపోయారు. ఎందుకంటే నల్లరేగడి పొలమంతా తెల్లటి మంచు బిందువులతో తళతళలాడుతోంది, ఉప్పుపంట పెరుగుతోందని దొంగలు ఉత్సాహపడ్డారు.

ఒకరోజు మధ్యాహ్నం పొలం దగ్గరికి వచ్చి చూసేసరికి పొలం తెల్లగా లేదు మంచుబిందువులన్నీ సూర్యకిరణాలకు మాయమయ్యాయి. ఆవిరయిపోయాయి కానీ తెలివి తక్కువ దొంగలు యిదంతా ఎవరో తాము లేనప్పుడు చేస్తున్నారని, తమ ఉప్పు పంటను రహస్యంగా వేసుకుపోతున్నారని అనుకున్నారు.

ఈ సంగతి కనిపెట్టి దొంగల్ని పట్టుకోవాలని దొంగ లనుకున్నారు. ఒక రోజు ఉదయాన్నే తుపాకితో సిద్ధమై వచ్చారు. పావురాలు గుంపుగా పొలంలో వాలాయి. అయితే ఉప్పుదొంగలు యివన్నమాట అని మొదటి దొంగ తుపాకీ సిద్ధం చేశాడు. అలికిడికి అవి ఎగిరాయి, ఒక పావురం రెండోదొంగ భుజం మీద వాలింది. మొదట దొంగ తుపాకీ పేలిస్తే అది రెండోదొంగ భుజానికి తగిలింది. పావురం ఎగిరిపోయింది. రెండోదొంగని యిద్దరూ మోసుకుని డాక్టరు దగ్గరకు వెళ్ళారు.

ఈ విషయం తెలిసిరైతులు వచ్చారు. దొంగల ఉప్పు సేద్యం గురించి తెలిసి రైతులు నవ్వుకున్నారు.

వ్యవసాయం తమవల్ల జరగదని తీర్మానించుకుని దొంగలు తిరిగి తమ వృత్తిలోకి దిగాలని నిర్ణయించుకున్నారు.

# 13 రాజపుత్రుడి త్యాగం

జయదేవుడు రాజకుమారుడు, తండ్రితో గొడవపడి రాజ్యం వదిలి భార్యాబిడ్డలతో పొరుగు రాజ్యానికి వెళ్ళిపోయాడు. అక్కడ ఏవో పనులు చేసుకుంటూ జీవించసాగాడు. ఆ ప్రాంతంలో అతనికి మంచి పేరు వచ్చింది. అతని పేరు ఆ దేశం రాజు చెవిన పడింది. అతన్ని పిలిపించాడు, అతని పుట్టుపూర్వోత్తరాలు ఆరా తీశాడు. జయదేవుడు రాజకుమారుడని తెలిసి పైగా దూరపు బంధువని తెలిసి సంతోషించాడు.

రాజు జయదేవుని కావలసిన సదుపాయాలు కల్గించి మంచి భవన మిచ్చి అతనికి ఏమికావాలో కోరుకోమన్నాడు. జయదేవుడు 'రాజా! మీ అభిమానానికి నేను కృతజ్ఞుణ్ణి. నాకు ఏవయినా సాహసమయిన పనులు చెప్పండి. పనిలేని పక్షంలో మీరు కలిగించే సౌకర్యాల నాకు వద్దు, అన్నాడు. రాజు ఆమాటల్తో సంతోషించి, నా అంగరక్షకుడిగా వుండు. అవసరమయినపుడు నీకు పని చెబుతాను, అని రోజుకు వెయ్యి రూపాయలు జయదేవుడికి యివ్వమని కోశాధ్యక్షుడితో  చెప్పాడు. అంత పెద్దమొత్తం జయదేవుడికి రోజూ యివ్వడం చూసి అందరూ ఈర్ష్య పడ్డారు.

ఒకరోజు హఠాత్తుగా పెద్దతుఫాను మొదలయింది. ఈదురుగాలులు, చెట్లు విరిగిపడుతున్నాయి. యిల్లు కూలుతున్నాయి చీకటి పడిపోయింది అప్పుడు రాజభవనానికి తూర్పు దిక్కునించీ ఎవరో స్త్రీలు ఆనందంతో పాటలు పాడుతూ వున్నట్లు వినిపించింది. రాజు ఆశ్చర్యపోయాడు, యింత వర్షంలో తుఫానులో కొందరు ఏడవడం, కొందరు పాటలు పాడడం ఆశ్చర్యాన్ని కలిగించింది.

రాజు జయదేవుణ్ణి పిలిచి, ఇప్పుడు నీ సాహసానికి అవకాశం వచ్చింది వెంటనేవెళ్ళి కొందరు ఎందుకు ఏడుస్తునారో, కొందరు ఎందుకు నవ్వుతున్నారో కనుక్కునిరా, అన్నాడు.

జయదేవుడు మొదట ఏడుస్తున్న స్త్రీల దగ్గరికి వెళ్ళి ఎందుకు మీరు ఏడుస్తున్నారు? అని అడిగాడు. వాళ్ళు రేపు ధర్మాత్ములయిన మన రాజుగారు చనిపోబోతున్నారు. ఆ బాధలో ఏడుస్తున్నాం అన్నారు.  ఆ మాటలు విని దిగులు పడినా రాజు మళ్ళీ సహనంతో జయదేవుణ్ణి అనుసరించాడు. జయదేవుడు     ఉత్తరద్వారం దగ్గర పాటలు పాడుతున్న స్త్రీల దగ్గరికి వెళ్ళి 'ఎందుకు మీరు పాటలు పాడుతున్నారు?' అని అడిగాడు వాళ్ళు, రేపు చనిపోబోతున్న రాజుగారు స్వర్గానికి వెళతారు. ఆయనకు తోడుగా మేమందరం వెళు

తున్నాం ఆ ఆనందంతో గానం చేస్తున్నామన్నారు.

జయదేవుడు, అంత వుత్తముడు, ధర్మాత్ముడు అయిన రాజు బతికి వుండడానికి ఏ అవకాశమూ లేదా? అన్నాడు.

వుంది. ఎవరయినా రాజవంశానికి చెందిన వ్యక్తి ఆత్మబలిదానం చేస్తే రాజు బతికి వుండే వీలువుంది, అన్నారు.

జయదేవుడు, నేను రాజవంశీకుణ్ణే, నాది రాజరక్తమే నేను ఆత్మబలి దానానికి సిద్ధం అన్నాడు.

ఆ స్త్రీలు ఒకర్నొకరు చూసుకుని, ఐతే సిద్ధంకా, అన్నారు. జయదేవుడు నాకు ఒక్క అరగంట సమయమివ్వండి, యింటి దగ్గర నా భార్య ఎదురుచూస్తూ వుంటుంది. ఆమెతో ఒక్కమాట చెప్పి వస్తాను, అన్నాడు. యిదంతా రాజు గమనిస్తూనే వున్నాడు.

జయదేవుడు, యింటికి బయలుదేరాడు. రాజు రహస్యంగా అనుసరిం చాడు ఎందుకింత ఆలస్యం మీ కోసమే ఎదురుచూస్తున్నా, అందామె జయదేవుడు జరిగిన విషయమంతా వివరించి నన్ను అంతగా నమ్మిన రాజు కోసం నేను ప్రాణాలు సమర్పిస్తాను. అంతకన్నా నాకు అదృష్టమేముంటుంది? అన్నాడు.

అతని భార్య నిజమైన నమ్మకస్తుడయిన మనిషి చేసే పనే మీరూ చేస్తున్నారు. మీతో బాటు నేనూ ఆత్మబలిదానం చేస్తానంది జయదేవుడు, చిన్న వాడయిన మనకొడుకు వున్నాడు. అతని ఆలనాపాలనా ఎవరు చూస్తారు! నువ్వు వాడికోసం బతకాలి,అన్నాడు.

అయితే వాణ్ణి కూడా రాజు కోసం బలియిద్దాం. మనకుటుంబం ఆయనకు రుణపడివుంది. ఆ రుణం ఈ విధంగా తీర్చుకుందాం, అంది భార్య అంతా వెంటున్న రాజు ఆ కుటుంబం ధైర్యానికి, విశ్వాసానికి విస్తుపోయాడు.

జయదేవుడు భార్యతో, కొడుకుతో ఉత్తర ద్వారం దగ్గర వున్న స్త్రీల దగ్గరకు వెళ్ళాడు. ఆలస్యమైంది మన్నించండి అన్నాడు. మా కుటుంబమే ఆత్మ సమర్పణ చేసుకుంటుంది అన్నారు. మాకు అభ్యంతరం లేదని, వాళ్ళన్నారు.

మెరిసే ఖడ్గం తీసి కొడుకు తలను నరికాడు, ఇంకో వేటుతో భార్య తల నరకడానికి సిద్ధపడ్డాడు. అప్పుడు ఆ స్త్రీలు, ఆగు! జయదేవా! నువ్వు వుత్తముడివి. త్యాగశీలివి. నీ త్యాగం అసమానం నిన్ను పరీక్షించడం కోసం వచ్చిన దేవదూతలం మేము. నీ కొడుకును కూడా బతికిస్తాం రాజు చిరాయువుగా వుంటాడు, అని ఆశీర్వదించి అదృశ్యమయ్యారు.

అంతవరకు అనుసరించిన రాజు ముందుకు వచ్చాడు. జయదేవుని త్యాగశీలానికి ముగ్ధుడయి కన్నీళ్ళతో అతన్ని కౌగిలించుకున్నాడు.

ఆ రాజుకు సంతానం లేకపోవడంతో జయదేవుడే ఆ రాజ్యానికి పట్టాభిషిక్తుడయ్యాడు.

# 14 గుర్రబ్బండి

కష్టపడి పొలం పండించి పంట అమ్మగా వచ్చిన డబ్బుల్లో కొంత ఆ దాచేసేవాడు. అట్లా కొన్నాళ్ళు కూడబెట్టిన ధనంతో మరింత పొలం కొన్నాడు.

మెల్లగా సంపాదన ఎక్కువైంది. కూలివాళ్ళను పెట్టుకుని పొలం పనులు చేయించాడు. ఐనా తను కూడా వుదయాన్నే పొలానికి వెళ్ళి కష్టపడేవాడు. క్రమంగా గుడిసె స్థానంలో చిన్న యిల్లు కట్టుకున్నారు. చిన్నయిల్లు స్థానంలో పెద్దయిల్లు వచ్చింది.

అంతాబాగానే వుంది. అతను కష్టజీవేకానీ ఆశపోతుకాదు. జీవితం సంతృప్తిగా వుంటేనే సంతోషంగా వుంటుందాని తెలిసినవాడు. కానీ అతని భార్యకు ఆశెక్కువ, గొప్పలు పోవడం యిష్టం ఎప్పటినించో ఆమెకు గుర్రబ్బండి కావాలని కోరిక, తనలాంటి సంపన్నురాలు గుర్రబ్బండిలో వెళితే ఆహ దాని దారే వేరు అనుకునేది.

భర్తతో చెబితే అంత బడాయి మనకు అవసరమా అనేవాడు. ఒక రోజు రామదేవ్ పొలం బయల్దేరాడు. భార్య, మీరు రేపటి కల్లా గుర్రబ్బండి కొనకపోయారో నేను తిండి నీళ్ళు మానేస్తా, అంది ఎప్పటిలా రాందేవ్ మనకంత అవసరమా అన్నాడు.

అవసరమే నేను వూళ్ళోకి వెళ్ళాలన్నా, ఏవయినా సరుకులు కొనాలన్నా నడిచి వెళ్ళాలంటే నామోషీగా వుంది. గుర్రబ్బండి వుంటే వారానికొకసారి మా అమ్మను కూడబెట్టుకుని సరదాగా వూరంతా తిరిగి వస్తాను, అంది.

అత్తగారంటే రామ్‌దేవ్‌కు తగని మంట

గుర్రబ్బండి నేను కొన్నాను, నువ్వు తిరుగు నాకు అభ్యంతరం లేదు కానీ మీ అమ్మను వూరేగిస్తానంటే ససేమిరా నేను ఒప్పుకోను, అన్నాడు. ఆమెకేమో వాళ్ళ అమ్మంటే వల్లమాలిన ప్రాణం 'మీరలా అంటే వారానికొకసారి కాదు, రోజూ మా అమ్మని బండిలో తిప్పుతాను. మా అమ్మంటే మీరు కళ్ళలో నిప్పులు పోసుకుంటారు అంది. రామ్‌దేవ్‌కు కోపం వచ్చింది.

నేను ఒక సారి చెబితే వినాలి. ఎప్పుడూ మీ అమ్మ ప్రసక్తి తేవడానికి వీల్లేదు. ఆమె బండిలో ఎక్కడాన్ని నేను ఎట్టి పరిస్థితిలోనూ ఒప్పుకోను అన్నాడు. భార్య మీరు ఎన్నిచెప్పినా

అసలు మా అమ్మ తోడు లేందే నేను బండిలోనే వెళ్ళను అంది.

దాంతో ఆగ్రహం కట్టలు తెంచుకున్న రామ్‌దేవ్ దగ్గరే వున్న కొరడా తీసుకుని యింకోసారి మీ అమ్మమాట చెప్పావంటే చర్మంవూడొచ్చేలా కొడతాను, అన్నాడు. అతని భార్య జగమొండి.

మా అమ్మ లేకుండా బండిలో వెళ్ళను. కొట్టండి అంది. ఎప్పుడూ కొట్టని రామ్‌దేవ్ భార్యను కొరడాతో కొట్టాడు,అరుపులు పెడబొబ్బలు విని ఇరుగు పొరుగు వచ్చారు ఏమైందన్నారు.

వీళ్ళ అమ్మ లేకుండా ఈమె మా గుర్రబ్బండిలో ఎక్కదట అన్నాడు రామ్‌దేవ్. పక్కింటి వ్యక్తి పరిస్థితి గ్రహించి 'రామ్‌దేవ్' మొదట నా వ్యవహారం తేల్చండి తరువాత గొడవపడుదురు గానీ. మీ తెల్లగుర్రం మాపొలంలో పడి పొలమంతా మేసేసింది. దానికి తగిన మూల్యం చెల్లించకపోతే నేను కోర్టుకు వెళతాను అన్నాడు.

నాకు గుర్రమే లేదు కదా! అది నీ పొలంలో పడి ఏలా మేసింది? అన్నాడు. రామ్‌దేవ్ ఆలోచనలో పడ్డాడు.

పొరుగింటి వ్యక్తి, లేని గుర్రబ్బండి కోసం నువ్వు భార్యను కొట్టగా లేంది లేని గుర్రం నా పొలంలో మేయడంలో ఆశ్చర్యమేముంది? అన్నాడు. దాంతో రామ్‌దేవ్ కోపం తగ్గి అందరిముందు భార్యకు క్షమాపణలు చెప్పారు.

మరుసటి రోజు కల్లా గుర్రబ్బండి వచ్చినట్లు మనం వూహించుకోవచ్చు.

# 15 గడ్డి విలువ

రాజస్థాన్‌లో అవి కరువురోజులు. వర్షాభావంవల్ల పంటలన్నీ దెబ్బ తిన్నాయి. చేతికొచ్చే గోధుమ పంట ఎండిపోయింది. పేదవాళ్లు సంపన్నులు అందరూ యిబ్బందులు పడుతున్నరోజు.

ఒక మార్వాడీ ధనవంతుడు, భూస్వామి ఐనా అతని పొలాలన్నీ దెబ్బతిన్నాయి. అలాంటి కష్టసమయంలో కనీసం గడ్డి కూడా ఎంతో విలువైందని గడ్డిమోపులు కట్టి పశువుల కొట్టంలో పక్కగదిలో మూలగా పేర్చి పెట్టాడు.

ఒక రోజు భోజనం చేసి మార్వాడీ పడుకున్నాడు. అర్థరాత్రి వున్నట్లుండి ఏదో శబ్దమైతే మార్వాడీకి మెలకువ వచ్చింది. ఎవరో పక్క గదిలోకి వెళ్ళుతున్నట్లు అనిపించింది. చూస్తే వాడు దొంగ దొంగతనానికి యింట్లోకి జొరబడ్డాడు.

మార్వాడీ లేద్దామా అనుకున్నాడు, లేస్తే దొంగతనం మీదపడి కొడతాడేమో చంపుతాడేమో అని భయపడ్డాడు. పక్కగదిలో బీరువా డబ్బు దస్కం వుంటాయి. ఎట్లాగయినా దొంగ దృష్టి మళ్ళించాలి అని ఆలోచనలో పడ్డాడు. మెల్లగా భార్యను లేపాడు. ఆమె కళ్ళు నులుముకుంటూ నిద్రలేచి ఏమయింది? ఎందుకింత అర్థరాత్రి నిద్రలేపారు?అని అడిగింది. ఏం లేదు పశువుల కొట్టం పక్కగది తాళం వేశాను! అన్నాడు. ఎందుకు అనడిగింది? ఎందుకంటే ఈ రోజుల్లో గడ్డి బంగారం ధర పలుకుతోంది. అందుకని దాన్ని భద్రంగా చూసుకోవాలి అన్నాడు.

నేను సవాలక్ష పనుల్లో వుంటాను నాకు గుర్తులేదు, అని పక్కకు తిరిగి పడుకుంది. మార్వాడీ కూడా కాసేపటికి నిద్రపోయాడు.

దొంగయిదంతా చాటునించీ వింటున్నాడు. వాళ్ళు నిద్రపోయేదాకా వుండి, అటునించీ దిగి పశువుల కొట్టం పక్కగదికి వెళ్ళాడు. అక్కడ గడ్డిమోపులాగా పేర్చివుంది. గడ్డికి లోకంలో యింత ధరవుందా? అని దొంగ ఆశ్చర్యపోయాడు, కానీ మార్వాడీ మాటలు నీటిమూటలు కావు అతను ఏదీ వూరికే చెప్పడు. ప్రస్తుత పరిస్థితుల్లో గడ్డి బంగారు ధర పలుకుతోందని చెప్పాడు. నిజమే అయి వుంటుంది. యిక్కడ యిన్ని గడ్డి మోపులున్నాయి. రోజుకొకటి తీసుకెళ్ళి అమ్ముకున్నా నేను ధనవంతుణ్ణయిపోవచ్చు

అనుకుని మెల్లగా ఒక గడ్డి మోపు తలపై పెట్టుకుని అక్కణ్ణించి జారుకున్నాడు.

మార్వాడీ నిశ్చింతగా నిద్రపోయి ఉదయాన్నే లేచి యింట్లో ఏమీ పోలేదని నిర్ధారించుకుని తన షాపుకు బయల్దేరాడు.

దొంగ రాత్రి తనను ఎవరూ గుర్తించలేదని గడ్డిమోపుతో మార్వాడీ షాపుకు వచ్చాడు. అతను మార్వాడీని గుర్తించలేదు కానీ మార్వాడీ అతన్ని గుర్తుపట్టాడు. దొంగ, అయ్యా! ఈ గడ్డి మోపుకొంటారా? అని అడిగాడు. మార్వాడీ 'తప్పక కొంటాను. ఎంత? అన్నాడు దొంగ, మీకు తెలియంది ఏముంది? ఈ రోజుల్లో గడ్డి ధర బంగారం ధర పలుకుతోందట కదా! అన్నాడు.

'ఎవరు చెప్పారు నీకు? అన్నాడు మార్వాడీ. ఆ మాటల్తో కొంచెం కలతపడి, ఎవరో చెప్పడమెందుకండీ! వున్న పరిస్థితిలో యిప్పుడు పశువులకు పచ్చగడ్డి దొరకదు కానీ ఎండు గడ్డి ఎక్కడ బడితే అక్కడ దొరుకుతుంది. అన్నారు దొంగకంతా అయోమయంగా వుంది.

మార్వాడీ సరే ఎంత కిస్తావు చెప్పు అన్నాడు దొంగ.  బంగారమంత కాదు కానీ కొద్దిగా తక్కువ చేసుకోండి అన్నాడు. మార్వాడీ వాణ్ని తెలివితక్కువ తనానికి నవ్వుకుని ఒక కట్ట అర్థరూపాయికిస్తాను! అన్నాడు.

ఆ మాటల్తో దిగాలు పడిన దొంగ, మరీ అంత అన్యాయము? అన్నారు మార్వాడీ మొదట గడ్డి దొంగిలించే ముందు నీ బుద్ధి గడ్డి తినింది. నేను చెప్పిన మాటలు నిజమని నమ్మావు అని అంగట్లోనించీ లేచాడు.

అమ్మబాబోయ్! దొరికిపోయాననుకుని గడ్డిమోపు పడేసి దొంగ కాలికి బుద్ధి చెప్పాడు మార్వాడీ నవ్వుకున్నాడు.

# 16 విలువైన ఖడ్గం

రాజపుత్రులు చిన్నప్పుడు కత్తి బొమ్మల్తో ఆడుకుంటారు. పెద్దయ్యాకా కత్తియుద్ధం నేర్చుకుంటారు. వాళ్ళ నడుముకు కత్తి ఎప్పుడూ వేలాడుతూ వుంటుంది. పడుకున్నప్పుడు పక్కన వుంటుంది. ఖడ్గమన్నది వాళ్ళ శరీరంలో భాగం. వాళ్ళు కత్తికి ఎంతో విలువయిస్తారు. యిది అందరికీ వర్తిస్తుందని కాదు.

ఒక ఠాకూర్ దగ్గర ఒక ఖడ్గముంది. అతనికి రెండు వందల రూపాయలు అవసరమయింది. యితర వస్తువుల్ని అమ్మి, కుదవపెట్టో ఆ సొమ్మును తెచ్చు కోవచ్చు. అతనేమీ లేనివాడు కాదు. కానీ సమయానికి సొమ్ము లేకపోయింది. భార్య నగలు, బంగారం కుదువపెట్టడానికి మనస్కరించలేదు. ఎప్పట్నించో యింట్లో పడివున్న ఈ ఖడ్గాన్ని, నిరుపయోగంగా వున్నదాన్ని సొమ్ము చేసుకోవాలను కున్నాడు.

ఆ కత్తిని తీసుకుని వడ్డీవ్యాపారస్థుని దగ్గరకు వెళ్ళాడు ఈ కత్తిని పెట్టుకుని రెండువందల రూపాయలివ్వు. త్వరలో తిరిగియిచ్చి దీన్ని తీసుకుంటాను, అన్నాడు. నిజానికి ఆ కత్తి పదిరూపాయలు కూడా చెయ్యదు. వడ్డీ వ్యాపారస్థుడు ఆ కత్తిని అటూయిటూ తిప్పిచూసి, దీన్ని కుదవపెట్టుకోవడమా. యిప్పటిదాకా ఏవయినా వస్తువులు, బంగారం నగలు లాంటి పెట్టుకుని డబ్బుయిచ్చాను కానీ మొదటిసారి కత్తిని తెచ్చిన మిమ్ముల్ని చూస్తున్నా అన్నాడు.

'ఇది రాజపుత్రుని ఖడ్గం. వారసత్వంగా వచ్చింది. ఇది పరువుకు, గౌరవానికి చిహ్నం. దీన్ని వెలకట్టలేం! అన్నాడు.

నిజమేకానీ నేను పెట్టుకునే వస్తువుల విలువమదింపు చేస్తాను, అన్నాడు వ్యాపారి. నువ్వు చెప్పినట్లు మదింపు చేసినా యిది ఐదు వందల రూపాయల వుతుంది అన్నాడు. ఠాకూర్ ఎట్లాగయినా ఆ కత్తిని వదిలించుకునే ఆలోచనతో.

ఆ మాటలకు వ్యాపారి కొంత మెత్తబడ్డాడు. ఠాకూర్, తప్పని సరయి ఈ ఖడ్గాన్ని కుదువపెడుతున్నానే కానీ యిది నా పరువు మర్యాదకు సంబంధించిన విషయం. నెలలో మీ డబ్బు తిరిగి యిచ్చేస్తాను, అన్నాడు భరోసాగా.

రాజపుత్రుల మాట విలువ తెలిసిన వారు మారుమాట్లాడకుండా రెండు వందల

రూపాయలిచ్చి ఆ ఖడ్గాన్ని తీసుకున్నాడు. మొత్తానికి వ్యాపారిని బుట్టలో వేసుకున్నాననుకుని ఠాకూర్ ఆ రెండు వందలు పట్టుకుని వెళ్ళిపోయాడు.

నెల గడిచింది. రెండు నెలలు గడిచాయి. ఠాకూర్ తిరిగిరాలేదు. వ్యాపారిని తప్పించుకు తిరుగుతున్నాడు. మొత్తానికి మోసపోయాననుకున్నాడు వ్యాపారి.

ఒకరోజు వ్యాపారి యింటికి ఒక మిత్రుడు వచ్చాడు. జరిగిన విషయం మిత్రుడితో చెప్పాడు. మిత్రుడు 'ఏదీ ఆ ఖడ్గాన్ని చూపించు' అన్నాడు. వ్యాపారి చూపించాడు. యిది కనీసం పదిరూపాయల విలువ కూడా చెయ్యదు. ఖడ్గం కుదువ పెట్టడమన్నది పరువుకు సంబంధించిన విషయమని అతను అనుకుని వుంటే అతనీ పాటికి వచ్చి నీ డబ్బు నీకిచ్చి తన ఖడ్గం తను పట్టుకు పోయేవాడు, అన్నాడు.

వ్యాపారికి నిజం తెలిసివచ్చింది. ఠాకూర్ తనను మోసం చేశాడని గ్రహించాడు. ఠాకూర్‌కు బుద్ధి ఎలా చెప్పాలా అని ఆలోచనలో పడ్డాడు. ఒక ఐడియా వచ్చింది.

వెంటనే ఎవరూ లేనిది చూసి యింటి వెనక్కి వెళ్ళి తవ్వి కత్తిని భూమిలో పాతి పెట్టాడు. ఉదయానే కత్తి కనిపించ లేదని సేవకుల్ని వెతకమన్నాడు. వాళ్లంతా వెతికి కనిపించలేదన్నారు.

అయ్యో! యిది పరువుగల రాజపుత్రుని ఖడ్గం. ఈ విషయం అతని చెవిన పడితే నా ప్రాణం తీస్తాడు అన్నాడు. అంతే కాదు పది మందికి చెప్పాడు.

ఆ విషయం ఠాకూర్ చెవినపడింది. వ్యాపారికి కావలసిందదే. తన ఖడ్గం గౌరవనీయమయిన వారసత్వానికి సంబంధించిందని విలువైందని వ్యాపారి అనుకుంటున్నట్లు ఠాకూర్ గ్రహించాడు.

పైగా ఆ ఖడ్గం విలువ ఐదు వందలయినా అవుతుందని అప్పట్లో చెప్పినట్లు గుర్తొచ్చింది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని వ్యాపారస్థుడి దగ్గర మరింత డబ్బు లాగాలని ఠాకూర్ ప్రణాళిక వేశాడు.

తన భార్య నగలు యింకో వ్యాపారస్థుడి దగ్గర కుదువపెట్టి రెండు వందల రూపాయలు తీసుకున్నాడు.

గంభీరంగా ఏమీ తెలీనట్లు వ్యాపారి దగ్గరకు వచ్చాడు. ఠాకూర్ వస్తాడని వ్యాపారికీ తెలుసు. ఏం ఠాకూర్ గారు! యిన్నాళ్ళకు దయచేశారు! అన్నాడు. ఠాకూర్ పనుల తొందరవల్ల రాలేక పోయాను. సరే! యిదిగో! నీ డబ్బు తీసుకుని నా ఖడ్గం నాకిచ్చెయ్ అన్నాడు.

వ్యాపారి ఠాకూర్! పొరపాటయింది ఆ కత్తిని ఎక్కడో పెట్టి మరచి పోయాను, అది కనిపించకుండా పోయింది.అన్నాడు. ఠాకూర్, అదెలా? అది నా పరువు, మర్యాదకు సంబంధించిన విషయం. లేని పక్షంలో అప్పుడే చెప్పాను. దాని ధర ఐదువందలు అన్నాడు.

వ్యాపారి సరే అంతగా మీరు నిలదీస్తున్నారు కాబట్టి వెతికి వస్తాను 'వుండండి' అని యింట్లో వెతికి వెళ్ళి కత్తి తీసుకొచ్చాడు. కత్తిని చూస్తున్న ఠాకూర్ ముఖం పాలిపోయింది.

యిదంతా వ్యాపారి చూస్తూనే వున్నాడు. ఠాకూర్ చేతిలోని డబ్బు సంచిని తీసుకుని ఆ చేతిలో ఖడ్గం పెట్టాడు. మాటా పలుకు లేకుండా ఠాకూర్ మౌనంగా వెనుదిరిగాడు.

# 17 అమాయకుడి తెలివి

రాజస్థాన్ ఎడారిలోని ఒక గ్రామంలో నివసిస్తూ సమీపంలోని చిట్టడవులో కట్టెలు కొట్టి జీవించే ఒక అమాయకుడు వుండేవాడు. అతనొక సారి ఎడారి దాటి ఒక నది దగ్గరున్న గ్రామాన్ని చూశాడు. పచ్చటి పంటలతో గ్రామం కళకళ లాడుతోంది. బావులనిండుగా నీళ్ళున్నాయి. అన్నిటికన్నా అతన్ని ఆశ్చర్యపరచింది.

ఒక చక్రం. ఆ చక్రం చుట్టూ బక్కెట్లు అమర్చివున్నాయి. దాన్ని దిప్పి తే అది బావిలోకి తిరిగి బక్కెట్ల నిండుగా నీళ్ళు నిండుతాయి. ఆ నీళ్ళు బయటపడి కాలువలగుండా పొలాలకు నీళ్ళు వెడతాయి.

ఈ దృశ్యం అతన్ని ఆశ్చర్య పరిచింది. ఒక బావి దగ్గర పదిమంది రైతులు పిచ్చాపాటీ ముచ్చటించుకుంటున్నారు. ఇతను ఆశ్చర్యంగా కళ్ళింతలు చేసుకుని చూస్తున్నాడు. ఆ పొలం యజమాని ఐన రైతు ఇతన్ని చూసి! వీడెవడో అమాయకుడులా వున్నాడు. వీణ్ణి ఆటపట్టిద్దామనుకుని, ఏం చేస్తున్నావు? అన్నాడు, ఈ చక్రం ఎంత లోపలికి వెళుతుంది అన్నాడు, దీని లోతు చెప్పడం కష్టమన్నాడు, రైతు.

మరిలోపలికి వెళ్ళిన బక్కెట్లకు నీళ్ళుఎవరు నింపుతున్నారు అన్నాడు అమాయకుడు. అక్కడ గుమిగూడిన రైతులు అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు.

పొగరుమోతయిన రైతు నీకు తెలీదా! బావిలోపల వున్న మీ నాన్న ఈ బకెట్లకు నీళ్ళు నింపుతున్నాడు అన్నాడు. రైతులంతా నవ్వారు అమాయకుడు కన్నీళ్ళు పెట్టుకుని, అయ్యో! మా నాన్న ఎంత బాధపడుతున్నాడో పాపం చలికి ఎట్లా తట్టుకుంటున్నాడో అన్నాడు.

రైతు అందుకేమీ నాన్న చలికి తట్టుకోవాలంటే నీ పై వున్న కంబలి యివ్వు, అది మీ నాన్నకు చేరేలా చేస్తాను. అప్పుడు మీ నాన్న చలి బాధ నించీ తప్పించుకుంటాడు అన్నాడు.

అమాయకుడు వెంటనే, అయ్యో! తప్పకుండా యివ్వండి అంటూ వెంటనే తన కంబలి యిచ్చాడు. వెళ్ళిపోయాడు మొత్తానికి నీ తెలివి తేటల్తో ఒక అమాయకుణ్ణి బుట్టలో

వేశావు అన్నారు రైతులు. సాటివాళ్ళు తన తెలివి తేటల్ని మెచ్చుకున్నందుకు రైతు గర్వపడ్డాడు.

తక్కిన రైతులు, నీ తెలివి తేటలకు మేమందరం కూడా కారణమే ఆ కంబలిలో మాకూ భాగమివ్వు అన్నారు.

రైతు యిప్పుడు వద్దు పంట చేతికందాకా తరువాత కంబలిని ముక్కలు చేద్దాం అన్నాడు. ఈ విషయం గ్రామమంతా తెలిసింది. రైతు ఒక అమాయకుణ్ణి మోసగించి కంబలి కొట్టేశాడని కొందరు జాలిపడ్డారు.

పంటలు కోత సమయంవచ్చింది. అమాయకుడు మళ్ళీ ఆ గ్రామానికి వచ్చాడు. రైతులో మోసపోయిన అమాయకుడు యితనే అని అందరికీ తెలిసింది.

అమాయకుడు అందరికీ తెలిసేటట్లు, మా నాన్న చలికి బాధ పడుతూనే బావిలో నీళ్ళనీ బక్కెట్లకి నింపి పొలాలకు పంపాడు. కాబట్టి పంటలో ఆయనకు భాగముంది. ఆయన వచ్చి తీసుకోలేదు కాబట్టి ఆ వాటా నాది. ఆయన నీళ్ళు తోడి పొలానికి నీరు కట్టి పంట పండించాడు. కాబట్టి నా సగం వాటా నాకు రావాలి అన్నాడు.

రైతు ఈ సంగతి తెలిసి కంబలి తీసుకొచ్చి, ఏదో ఆట పట్టించడానికి అలా అన్నానయ్యా. నీ కంబలి నువ్వు తీసుకో అన్నాడు. కానీ నేను దీన్ని తమాషా అనుకోవడం లేదు. నేను న్యాయం జరిగేదాకా వదిలిపెట్టను. కావాలంటే ఈ వూరి జనాన్ని అడగండి. నేను కోరుతున్న దాంట్లో తప్పు వుంటే చెప్పమనండి, అన్నాడు.

గ్రామస్తులంతా అమాయకుని తరపునే మాట్లాడారు. నవ్వులాటకు చేసిన పని నెత్తిమీదకు వచ్చిందని రైతు లబోదిబోమన్నాడు.

అమాయకుణ్ణి బాధ పెట్టినందుకు వీడికి తగిన గుణపాఠం జరిగింది. అని అందరూ సంబరపడ్డారు.

మంచివాడు రాజు కన్నా బలవంతుడేన్నట్లు అమాయకుడు భీష్మించు కున్నాడు. చచ్చినట్లు రైతు ఏడ్చుకుంటూ పంటలో సగం వాటా అమాయకుడికి యిచ్చాడు.

# 18 అదృష్టం దయదలిస్తే

రాజస్థాన్‌లో ఒక చిన్నరాజ్యముండేది. అది చిన్న రాజ్యమయినా సంపన్నమయిన రాజ్యం. రాజు మంచి మనసువున్నవాడు. హృదయానికి ఆనందం కలిగించే పనులు ఎవరు చేసినా వాళ్ళు అపరిచితులయినా వాళ్లని ఘనంగా సత్కరించేవాడు. రాజుకు ఎందరో స్నేహితులున్నారు. వాళ్ళు అన్ని వర్గాల నించీ వున్నారు. తమాషా ఏమిటంటే వాళ్లలో ఒక బిచ్చగాడు వున్నాడు. తరచుగా కాదు కానీ ఎప్పుడయినా అరుదుగా అతన్ని కలిసేవాడు. బిచ్చగాడు కూడా ఆ అవకాశాన్ని వుపయోగించుకుని రాజు నించీ లాభపడదామని ఎప్పుడు అనుకోలేదు.

బిచ్చగాడు నగర ద్వారం దగ్గర వుండేవాడు. పగలయినా రాత్రియినా అక్కడ వుండేవాడు. వర్షమొచ్చినా, ఎంత కాసినా అక్కణ్ణించి కదిలేవాడు కాదు. అది అతని దినచర్య. పైగా నోరు తెరిచి ఏదీ ఎవర్నీ అడిగేవాడు కాదు. ప్రాప్తమైనది తీసుకునేవాడు. అతను ఎన్నో సంవత్సరాల నించీ నగరద్వారం వద్ద వుండడంతో ఎవరు లోపలికి వెళు తున్నారు, ఎవరు బయటికి వస్తున్నారు, కొత్తవాళ్ళెవరు? పాతవాళ్ళెవరు? యివన్నీ అతనికి తెలిసేవి. దాదాపు అందరికీ అతను పరిచితుడే.

ఒక రోజు పెద్ద తుఫాను వచ్చింది. దుమ్ము ధూళి రేగింది. ఒకర్నొకరు గుర్తుపట్ట లేనంతగా దుమ్ము కమ్మింది. అప్పుడు నగరంలోకి వెళుతున్న యిద్దర్ని బిచ్చగాడు చూశాడు. ముఖాలు కనిపించకున్నా వాళ్ల నడకబట్టి, తీరును బట్టి వాళ్ళు కొత్తవాళ్ళని బిచ్చగాడు కనిపెట్టాడు. పైగా వాళ్ళిద్దరూ రైతులు వేషం వేసుకున్నారు కానీ ఆ బట్టలు వాళ్ళకు ఎంతో యిబ్బందిగా వున్నట్లు తెలిసి పోతోంది. ఆ యిద్దరూ నగరవీధుల్లోకి వచ్చారు. బిచ్చగాడు వాళ్ళని అనుసరించాడు వాళ్ళు గమనించలేదు, పైగా బిచ్చగాణ్ణి ఎవరు పట్టించుకుంటారు!

వాళ్ళిద్దరూ ఒక పూటకూళ్ళ యింటిలో విడిది చేశారు. రాత్రి అక్కడే పడుకున్నారు. వాళ్లు కొత్తవాళ్ళు అపరిచితులు. వాళ్ళపై సందేహం కలిగింది. ఆ విషయాన్ని బిచ్చగాడు రాజుకు చేరవేసి తన దారిన తాను నగర ద్వారం దగ్గరికి వెళ్ళిపోయాడు. రాజు ఆ కొత్త వ్యక్తులు శత్రురాజు గూఢచారులుగా భావించి బంధించాడు.

ఒకరోజు రాజు ఆర్భాటంగా వేటకు అడవికి వెళ్ళాడు. ఏనుగు నెక్కి భటుల్తో బాటు వెళ్ళెను. ఆ రాజ్యంలో పెద్ద అడవి వుంది. ప్రత్యేకించి అందులో ఎలుగుబంట్లు, జింకలు, ఎక్కువగా వుంటాయి. రాజు ఏనుగు మీద వెడుతూవుంటే పెద్ద బలమైన కర్రతో ఒక వ్యక్తి కనిపించాడు. పరికించి చూస్తే అతను బిచ్చగాడు.

సాయంత్రానికి బిచ్చగాడు తన బలమైన కర్రతో చంపిన ఎలుగు బంట్లను, జింకల్ని రాజుగారి ముందు వేసి తలవంచి నమస్కరించి మౌనంగా నగరం కేసి వెళ్ళిపోయాడు.

కొన్నాళ్ళు గడిచాకా ఎందుకో రాజు మనసులో బిచ్చగాడు మెదిలాడు. యిన్నేళ్ళుగా తను అతనికి ఎట్లాంటి సాయము చెయ్యలేదన్న సంగతి రాజుకు గుర్తొచ్చింది. అతని కేమయినా బహుమనం యివ్వాలనిపించింది. ఐతే ముందుగా అతన్ని ఎందుకో పరీక్షించాలనిపించింది. ఒక కొబ్బరికాయని జాగ్రత్తగా రంధ్రం చేసి దాంట్లో వజ్రాలు నింపి దానికి రంధ్రమే చెయ్యనట్లు దాని యథాస్థానంలో అమర్చాడు.

రాజు బిచ్చగాణ్ణి తన ఆస్థానానికి పిలిపించాడు. బిచ్చగాడు వచ్చి నమస్కరించి నిల్చున్నాడు. రాజు యిన్నేళ్ళుగా నువ్వు నాకు ఎన్నో సార్లు సహాయ పడ్డావు. ఆ ఋణం తీర్చుకుందామనుకుంటున్నాను. అందుకని నీకీ కొబ్బరికాయ నిస్తున్నాను అన్నాడు. బిచ్చగాడు బదులు చెప్పకుండా ఆ కొబ్బరి కాయ తీసుకుని తను ఎప్పుడూ నిలుచుండే నగర ద్వారం దగ్గరికి చేరాడు.

వేరేదేశం నించీ ఆ రాజు పంపిన సందేశాన్ని తీసుకొచ్చే ఒక వ్యక్తి ద్వారం దగ్గర ఆగి, ఈ కొబ్బరికాయ నాకు అమ్ముతావా? అన్నాడు, బిచ్చగాడు సరేనన్నాడు, అతను ఒక దమ్మి యిచ్చి కొబ్బరికాయ తీసుకున్నాడు. ఆ సందేశకుడు రాజును సందర్శించి కొబ్బరికాయ నిచ్చాడు. రాజు ఆశ్చర్యంతో ఇది నీకెలా వచ్చింది! అన్నాడు. ఆ సందేశకుడు చెప్పాడు. రాజు మళ్ళీ బిచ్చగాణ్ణి పిలిచి కొబ్బరికాయ నిచ్చాడు.

రాణిగారు ఆలయ సందర్శనార్థం వెళుతూ బిచ్చగాడి చేతిలోని కొబ్బరికాయతో ఆకర్షింపబడింది. ఆ కొబ్బరికాయని బిచ్చగాడి నుండి తీసుకుని అతనికీ బంగారు నాణెం యిచ్చింది. ఆ కొబ్బరి కాయని రాజుకి యిచ్చి, ఇది ఎంత అందంగా వుంది కదండి అంది. రాజు అది ఆమెకు ఎలా వచ్చిందో తెలుసుకున్నాడు నీరసపడ్డాడు. పాపం బిచ్చగాణ్ణి యింకా లక్ష్మీదేవి కరుణించలేదనుకున్నాను.

రాజు మళ్లీ బిచ్చగాణ్ణి తన దగ్గరకు పిలిచాడు. బిచ్చగాడు వచ్చాడు. ఏమయ్యా! రెండుసార్లు నీకు బహుమతిగా కొబ్బరికాయ నిస్తే అది రెండు సార్లూ తిరిగి నా దగ్గరికి

వచ్చింది. ఈసారి దాన్ని ఎవరికీ యియ్యకు అన్నాడు రాజు.

రాజా! నాకు ఎందుకు ఆ కొబ్బరికాయ నాకు వద్దు, అన్నాడు రాజు అతన్ని దగ్గరికి పిలిచి, అట్లాకాదు, నువ్వు దీన్ని నీ దగ్గర వుంచుకో, అని బలవంతంగా బిచ్చగాడికి యిచ్చాడు

బిచ్చగాడు, మహాప్రభో! నాకదివద్దు మీరే వుంచుకోండి. మీ అభిమానం నాకు చాలు అని తిరిగి రాజుకు యిచ్చాడు.

నేను చెబుతున్నాను కదా! యిది నీకు సంబంధించిందే. నీ దగ్గరే వుండాలి, అని మళ్ళీరాజు దాన్ని బిచ్చగాడికి యిచ్చాడు.

ఈ క్రమంలో కొబ్బరికాయ చెయ్యిజారి రాజు చేతి నించీ కిందపడి రెండు ముక్కలయి వజ్రాలన్నీ చెల్లా చెదరయ్యాయి. బిచ్చగాడు విస్తుపోయాడు.

రాజు, చూశావా! రెండుసార్లు లక్ష్మీ నీ దగ్గరికి వస్తే చేజార్చుకున్నావు. మొత్తానికి మూడోసారి లక్ష్మీ నిన్ను చూసి నవ్వింది అన్నాడు. రాజు అభిమానానికి బిచ్చగాడు తలవంచి నమస్కరించాడు.

# 19 ఎగిరే ఏనుగు

ఒక రాజుకు యిద్దరు కొడుకులు వాళ్లని ఎంతో ముద్దుగా పెంచాడు. వాళ్ళకు పదేళ్ళు వచ్చాయి. అప్పుడు రాణి చనిపోయింది. కొన్నాళ్లు బాధ పడిన అనంతరం రాజు మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. రాజకుమారుల బాధలు మొదలయ్యాయి. ఒకరోజు రాజు నగరంలో లేనప్పుడు సవతి తల్లి రాజకుమారు లిద్దర్నీ తీసుకెళ్ళి అడవిలో వదిలి పెట్టిరమ్మని చెప్పింది. భటులు ఆమె చెప్పినట్లే చేశారు.

రాజకుమారులు వయసులో చిన్నవాళ్లయినా ధైర్యస్థులు. భయపడకుండా అడవి దాటి పొరుగు రాజ్యం చేరారు. రాజధాని వీధుల్లో దిక్కు తోచక తిరుగుతూ వుంటే రథంమీద ఎదురువస్తూ ఆ రాజ్యానికి రాజు వాళ్ళని చూశాడు. వాళ్ళ ముఖవర్చసు చూసి ఆకర్షింపబడి వాళ్ళను తన అంతఃపురానికి తీసుకెళ్ళి వాళ్ళ వివరాలు అడిగాడు. పెద్దవాడు జరిగిందంతా వివరించాడు. తమ సవతి తల్లి తమని అరణ్యంలో వదిలిపెట్టిన సంగతి చెప్పాడు. మీరు దిగులుపడకండి హాయిగా వుండండి. మీకు ఏలోటు లేకుండా నేను చూసుకుం టాను పైగా నాకు ఒక్కటే అమ్మాయి. ఆ అమ్మాయిని పెద్దవాడికి యిచ్చి పెళ్ళి చేస్తాను. రాజ్యం మీ యిద్దరిది అన్నాడు.

కొంత కాలానికి పెద్దవాడికి తన కూతుర్నిచ్చి పెళ్ళి చేసి రాజు తన రాజ్యభారాన్ని ఒప్పగించాడు. తమ్ముడు అన్నవదినలకు సేవ చేస్తూ ఆనందంగా కాలం గడిపేవాడు.

ఇలావుంటే కొన్నాళ్ళకు పొరుగురాజు రాజ్యం చివరవున్న ప్రాంతాల పై దండెత్తాడు. ఆ రాజును తరిమెయ్యడానికి సైన్యంతో బయల్దేరుతూ పెద్దవాడు, నా తమ్ముణ్ణి భద్రంగా చూసుకో అని భార్యతో చెప్పి వెళ్ళాడు.

చిన్నవాడి భవనం ఉద్యానవనానికి దగ్గరగా వుండేది. చిన్నవాడు తోటపని నేర్చుకుని ఉద్యానవనంలో పనిచేస్తూ కాలక్షేపం చేసేవాడు ఒకరోజు పడుకుని వుండగా వుద్యానవనం నించీ ఏదో శబ్దం వస్తే లేచి చూశాడు.

ఉద్యానవనంలో ఒక పాలరాతి ఏనుగు బొమ్మవుంది. అది చూస్తూ వుండగానే ఆకాశంలోకి ఎగిరింది. ఆ దృశ్యాన్ని చూసి చిన్నవాడు ఆశ్చర్య పోయాడు. ఆ అద్భుతానికి

విస్తుపోయాడు.

మరుసటిరోజు కూడా మళ్ళీ అదే శబ్దం వచ్చింది. అప్పుడు పరికించి చూస్తే ఆ ఏనుగుపై తన వదిన వుంది. ఆమె ఏనుగును రెండు సార్లు చరిచింది. దాంతో ఏనుగు ఆకాశంలోకి లేచి కనిపించకుండా పోయింది.

చిన్నవాడి మనసు చిందరవందరయింది. యింత అర్థరాత్రి పైగా పాలరాతి ఏనుగు విగ్రహం, దానిపై తన వదిన. ఎక్కడికో ఎగిరిపోవడం అంతా మాయగా వుందే అనుకున్నాడు.

వుదయాన్నే చూస్తే ఏనుగు యథాస్థానంలోవుంది. ఏనుగును పరిశీలనగా చూశాడు. దానికడుపుకు ఒక తలుపు వుంది. తీసిచూస్తే అందులో మనిషి పట్టేంత స్థలముంది.

ఒకరోజు రహస్యంగా ఏనుగు కడుపులో దాక్కున్నాడు. అతని వదిన వచ్చి ఏనుగు పై కూచుని రెండుసార్లు ఏనుగును చరిచింది. ఏనుగు ఆకాశంలోకి లేచింది. కడుపులోని చిన్నవాడికి యిదంతా అద్భుతంలా వుంది. ఏనుగు ఆగినట్లు తెలిసింది. కాసేపటికి తన వదిన ఏనుగును దిగి వెళ్ళినట్లు తెలిసింది.

మెల్లగా తలుపు తెరిచి ఏనుగు కడుపునించీ బయటపడ్డాడు. యిటూ అటూ చూశాడు. అదొక పెద్ద భవనం అక్కడి నించీ ముందుకు కదిలాడు. ఎదురుగా పెద్దవూరేగింపు, మేళతాళాలు అంతా హడావిడిగా వుంది. అంతలో ఎవరో రాజవంశానికి చెంది వ్యక్తి దీపాల కాంతిలో చిన్నవాణ్ణి చూసి అతని దగ్గరికి వచ్చి అతన్ని పక్కకు తీసుకెళ్ళాడు.

చిన్నవాడు ఏమిటి విషయం? అన్నాడు. ఆ రాజకుటుంబీకుడు మేము చాలా కష్టంలోవున్నాం. మేముపొరుగు రాజ్యం వాళ్ళం. మారాజు కుమారుడికి ఈ రాజకుమార్తెతో వివాహం నిశ్చయమైంది. ఐతే వచ్చిన చిక్కేమిటంటే మా రాజకుమారిడికి మెల్లకన్నూ పైగా వికారంగా వుంటాడు. కానీ యివేవీ బయట పడకుండా పెళ్ళి నిశ్చయం చేశాం. రాజకుమార్తె తండ్రి లక్షల నగలు రాజ్యంలో భాగం కూడా యిస్తామన్నాడు. యిప్పుడు సరాసరి రాజకుమారుణ్ణి చూస్తే పెళ్ళి ఆగిపోవచ్చు. లేదా మమ్మల్ని బంధించవచ్చు. నువ్వు అందగాడిగా కనిపిస్తున్నావు. మమ్మల్ని  ఈ కష్టం నించీ గట్టెకించేవాడివి నువ్వే. పెళ్ళయేదాకా నువ్వు పెళ్ళి కొడుకుగా నటించు. అది పూర్తయ్యాకా మిగిలిన వ్యవహారం మేము చూసు కుంటాం అన్నారు.

తప్పనిసరయి చిన్నవాడు దానికి అంగీకరించదు. అలంకరించిన చిన్నవాడ్ని చూసి అందరూ ముచ్చట పడ్డారు. నువ్వు అదృష్టవంతురాలివని చెలికత్తెలు రాజకుమారితో

అన్నారు. రాజకుమారి ముసిముసి నవ్వులు నవ్వింది.

చిన్నవాడు తన వదిన ఎక్కడ వుందా అని చూశాడు. హడావుడిలో మునిగిపోయి ఆమె చిన్నవాణ్ణి పట్టించుకోలేదు. అంగరంగ వైభోగంగా పెళ్ళి జరిగింది.

వధూవరుల్ని పడకటింటిలోకి పంపారు. చిన్నవాడు రాజకుమారితో జరిగిందంతా చెప్పి దయచేసి నన్ను మన్నించు నిర్బంధ పరిస్థితుల్లో యిలా చేయాల్సి వచ్చింది అన్నాడు.

రాజకుమారి కన్నీళ్ళు పెట్టుకుని, ఎవరేమన్నా నువ్వే నా భర్తవి నువ్వు తప్పని సరయి వెళ్ళాల్సి వుంటే వెళ్ళు. కానీ నీవుంగరం నాకు యివ్వు. నా వుంగరం నువ్వు తీసుకో అంది. వాళ్ళు వుంగరాలు మార్చుకున్నారు. సమయం మించిపోయిందేమోనని చిన్నవాడు త్వరత్వరగా వచ్చి చూస్తే ఏనుగు వుంది. తలుపు తెరిచి దాంట్లో దాక్కున్నాడు. కాసేపటికి అతని వదిన వచ్చి ఏనుగు నెక్కింది. ఏనుగు గాల్లో ప్రయాణించి తమ రాజ్యంచేరింది. చిన్నవాడు తొందరలో ఏనుగు కడుపు నించీ బయటపడి యింట్లోకి వెళ్ళడాన్ని వదిన గుర్తించింది. ఈ సంగతి తెలిస్తే తన భర్త తనప్రాణం తీస్తాడని ఎలాగయినా మరిది పీడ వదిలించుకోవాలని పథకం వేసింది.

చిన్నవాడు నిద్రిస్తూవుంటే ఒక మంత్రదండంతో అతన్ని తాకింది. అతను జింకగా మారి అడవిలోకి పారిపోయాడు. మంత్రదండం తాకినపుడు అతని మెడకు ఒక పట్టీ ప్రత్యక్షమయింది. అప్పుడు జింకగామారాడు, అడవిలోకి వెళ్ళినా, ఎందుకు నా బతుకెట్లా మారింది. మా అన్న, నా భార్య లేళ్ళను యింకచూడలేనా? అని బాధపడ్డాడు. నేను అడవిలో వుండడం కన్నా మా ఉద్యానవనం దగ్గరే వుండడం మేలని తిరిగి వచ్చి అక్కడక్కడే గడ్డిమేస్తూ వున్నాడు.

పక్క రాజ్యంతో దండెత్తి అన్న తిరిగివస్తూ తన యింటి దగ్గర ఉద్యానవన సమీపంలో జింకను చూశాడు. జింక అన్నను చూస్తూనే ఆప్యాయంగా దగ్గరికి వెళ్ళింది. జింకను ముచ్చటపడిన అన్న దగ్గరికి తీసుకుని ముద్దు చేస్తూ మెడపట్టీ లాగాడు. అది చేతికి వచ్చేసి హఠాత్తుగా జింకమాయమై తమ్ముడు ప్రత్యక్షమయ్యాడు. అన్న ఆశ్చర్యపోయి విషయమడిగాడు. తమ్ముడు చెప్పాడు. తన వదిన మంత్రగత్తె అని సందేహం తెలిపాడు. మెడపట్టీ వేస్తే మళ్ళీ జింకగా మారాడు. అన్న వెళ్ళి అతని భార్యతో నా తమ్ముడుదేడి అని అడిగాడు. నిన్న వెళ్ళినవాడు యింకా రాలేదని అబద్ధం చెప్పింది. మెడపట్టీ లాగితే ప్రత్యక్షమయిన మరిదిని చూసింది. భర్తతో నేను చిన్నప్పుడు కొన్ని మాయలు నేర్చుకున్నాను. మా చిన్నాన్నరాజ్యం ఏడు సముద్రాల కావలవుంది. ఆయన కూతురు పెళ్లికి వెళ్ళి వస్తే

మీ తమ్ముడు నాతో రావడం చూశాను. నాపై అపనిందలు వస్తాయని యిలా చేశాను మన్నించండి అంది. అన్న తన భార్యను క్షమించాడు. ముగ్గురూ కలిసి ఏనుగు పై సప్త సముద్రాలు దాటి వెళ్లారు. అక్కడ కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న రాజకుమారి చిన్నవాడిని చూసి ఎంతో ఆనందించింది. మళ్ళీ వాళ్ళ పెళ్లి ఘనంగా జరిగింది. అన్నాదమ్ములు ఆనందంగా రాజ్యపాలన చేసుకుంటూ అరమరికల్లే కుండా కలిసివుండే రాజకుమార్తెల సఖ్యతతో ఆహ్లాదంగా జీవించారు.

# 20 ఛోటూ వైద్యం

అది మారుమూల గ్రామం. జనం అమాయకులు రోగాలు వచ్చినా వాళ్ళు వెళ్ళడానికి ఆ గ్రామంలో ఒక డాక్టరు కూడా లేదు.  ఒక నాటువైద్యుడు వున్నాడు కానీ అతనికి ఏమీ తెలీదు. ఏవో తెలిసీ తెలియని వైద్యం చేసేవాడు.

ఆ దేశానికి సంబంధించిన వైద్యమంత్రి ఆ పరిసరాల్లో మంచి వైద్యుడు లేడని తెలిసి రాజు అనుమతితో ఆ గ్రామానికి ఒక వైద్యుణ్ణి ప్రభుత్వం తరపున నియమించాడు. దాంతో నాటువైద్యుని కథ ముగిసింది. కొత్త డాక్టర్ తెలిసినవాడు, అతని దగ్గర అన్ని రకాల జబ్బులకు మందులు వున్నాయి. జనాల్ని శ్రద్ధగా పరిశీలించేవాడు. తగిన చికిత్స చేసేవాడు. అందువల్ల జనాలు ఎంతో సంతో షించారు. అట్లాంటి వైద్యుణ్ణి పంపినందుకు రాజుకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

ఆ వూళ్ళో ఛోటా అని ఒక అమాయకుడు వుండేవాడు. తల్లిదండ్రులకు అతనొక్కడే కొడుకు. కొత్త డాక్టర్ వూరికి రావడం ఆయన జనాలకు చికిత్స చేయడం, జనం ఎంతో సంతోషించడం. డాక్టర్ కీర్తిప్రతిష్టలు పెరగడం యివన్నీ గమనించాడు. ఎప్పటి కైనా తనూ డాక్టరంతటి వాడినయి, కీర్తి ప్రతిష్టలు పొందాలని భావించాడు, ఎక్కడికయినా వెళ్ళి వైద్యం గురించి తెలుసుకుని కొన్నాళ్ళ తరువాత తమ వూరికి వచ్చి తన ప్రతిభను ప్రదర్శించాలని నిర్ణయించుకున్నాడు. తన అభిప్రాయాన్ని చెబితే తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు.

ఛోటూ తండ్రి ఛోటూకి కొంత డబ్బిచాడు. తల్లి దారిలో తినడానికి ఎండు రొట్టెలు మూడు కట్టి యిచ్చింది. ఛోటు బయల్దేరాడు. ఉత్సాహంగా వుల్లా సంగా సాగాడు. మధ్యాహ్నం దాకా ప్రయాణించి అలసిపోయి ఒక చెట్టుకింద విశ్రాంతి కోసం కూచున్నాడు. కాసేపటికి ఆకలివేసింది. రెండు ఎండురొట్టెలు తిన్నాడు. అంతలో ఏదో శబ్దమొస్తే పక్కకి చూశాడు. పక్కనే వున్న చెట్టు యిద్దరు మనుషులు ఒక ఒంటె వున్నాయి. ఒంటె మెడవాచివుంది. నిజానికి అది వాపుకాదు. ఒంటె పుచ్చకాయమింగింది. చోటూ అది చూడలేదు. అది వాపు అనుకున్నాడు. మింగిన పుచ్చకాయ కడుపులోకిపోక, గొంతు లోకి రాక మధ్యలో ఆగిపోయింది.

ఆ యిద్దరు వ్యక్తులు కాసేపు ఆలోచించి ఏదో మాట్లాడుకున్నారు. ఒకతను ఒంటెను పట్టుకున్నాడు. యింకొకతను ఒక పెద్దరాయి తీసుకుని ఒంటె మెడలో వాపు వున్న దగ్గర రాయితో కొట్టాడు, దాంతో పుచ్చకాయ కడుపులోకి జారి మెడవాపు తగ్గిపోయింది.

యిదంతా చూస్తున్న చోటూ ఆశ్చర్యపోయాడు. వెంటనే ,ఆహా! వైద్యంలో మొదటిపాఠం నేర్చుకున్నాను. కాసేపటి తన ప్రయాణం కొనసాగించి ఒకగ్రామం గుండా వెళుతున్నాడు.

ఆ గ్రామంలో ఒక వృద్ధుడు మెడవాపుతో బాధపడుతూ కనిపించాడు. ఆ వృద్ధుని కొడుకు తండ్రిని వైద్యుని దగ్గర చూపించాలని వెళుతున్నాడు. ఛోటూకు ఎదురయ్యాడు.

ఛోటూ ఎక్కడికి వెళుతున్నారు అన్నాడు. వృద్ధుని కొడుకు, మా నాన్నకు మెడవాచింది, నొప్పితో బాధపడుతున్నాడు. పక్కగ్రామంలో వైద్యుడున్నాడు. చూపించడానికి తీసుకెళు తున్నాను అన్నాడు.

ఛోటూ, పక్కగ్రామందాకా వెళ్ళడమెందుకు? నేనూ వైద్యుణ్ణే. క్షణంలో మీ నాన్న మెడవాపు తగ్గిస్తాను అన్నాడు. ఆ వృద్దుని కొడుకు, అయ్యా! దేవుడు పంపించినట్లు మీరు ఎదురయ్యారు. మీ రుణం వుంచుకోను దయచేసి మా నాన్న మెడనొప్పి తగ్గించండి. మీకు కృతజ్ఞులమై వుంటాం అన్నాడు.

దగ్గరలో ఒక చెట్టు అరుగువుంది. వృద్ధుణ్ణి ఆ అరుగుమీద పడుకో మన్నాడు. బోర్లా పడుకోమన్నాడు. ఈ వైద్యం చూడడానికి వూళ్ళో జనం వచ్చారు. ఏదయినా పసరు పూస్తాడు, లేదా ఏమయినా మాత్రలు యిస్తాడేమో అనుకున్నారు.

ఛోటూ చేతిలో ఎలాంటి మందులు పెట్టె లేదు. ఏం వైద్యం చేస్తాడు! ఇలా చేస్తాడు? అని ఆసక్తిగా అందరూ చూశాడు.

ఛోటూ వృద్ధుని కొడుకుని, నీ తండ్రిని కదలకుండా పట్టుకో అన్నాడు. అతనలాగే చేశాడు.

ఛోటూ చెట్టు వెనక్కి వెళ్లి అదంతా వెతికాడు. అక్కడ ఏమీ లేదు, కొంత దూరం వెళ్ళి పెద్దరాయిని తీసుకున్నాడు జనమంతా వింతగా చూస్తున్నారు.

ఛోటూ రాయి తీసుకొచ్చి, కదలకుండా పట్టుకో అని, హెచ్చరించి ముసలివాడి మెడపై వాపు చితికిపోయేలా రాతితో కొట్టాడు దాంతో వూహించని పరిస్థితికి ముసలివాడి కొడుకు ఆశ్చర్యపోయాడు ముసలివాడు చచ్చాను దేవుడోయ్ అన్నాడు.

అందరూ ఛోటూను పట్టుకుని చితకబాదారు. ఏవరో పిచ్చివాణ్ణి వైద్యుడనుకుని నమ్మావు అని వృద్ధుని కొడుకుని అన్నారు. వృద్ధుడు రక్తం వోడుతూ వుంటే బండికట్టి వేరే గ్రామానికి తరలించారు.

ఈ మధ్యలో చావుతప్పి కన్ను లొట్టబోయి ఛోటూ, తప్పించుకుని పారిపోయాడు. ఒళ్ళంతా హూనమయింది. మూర్ఖులు తన వైద్యాన్ని నమ్మలేదని ఛోటూ అనుకుంటూ, ఆ రాత్రి విశ్రాంతి తీసుకోడానికి ఒక గ్రామంలో ఆగాడు. పూటకూళ్ల యింట్లో స్నానం చేశాకా ఒళ్ళు నొప్పులు కాస్త తగ్గాయి.

మళ్ళీ బయల్దేరాడు. ఒక యింటి దగ్గర ఒక వ్యక్తి కాలుచాపుకుని కూచున్నాడు. అతను వ్యాపారి. అతని కాలువాచివుంది. వైద్యుణ్ణి, చికిత్స చేస్తానన్నాడు. 'అంతకంటేనా? అన్నాడు వ్యాపారి. ఛోటూ హఠాత్తుగా కాలిపై ఒక రాయివేశాడు." చచ్చాన్రోయ్ దేవుడా" అని అరిచాడు వ్యాపారి. అతని యింట్లో పనివాళ్ళు వచ్చి ఛోటూను పట్టుకున్నారు. వ్యాపారి కాలు విరిగింది. బాధతో మెలికలు తిరిగాడు. 'వైద్యమంటే యిదా! ఈ వెదవకాలు విరిగేలా కొట్టండి, అన్నాడు వ్యాపారి. కట్టెతో పనివాళ్ళు ఛోటూ కాలు విరగొట్టారు.

ఛోటూ ఏడుస్తూ, నొప్పితో బాధపడుతూ, అసలు వెధవలకు వైద్యమంటే తెలీదు, వైద్యుణ్ణి గౌరవించడం తెలీదు, అన్నాడు.

ఎన్నో బాధల అనంతరం యిల్లు చేరి తల్లిదండ్రుల్తో జనం మూర్ఖులు. వైద్యుణ్ణి గౌరవించడం తెలియని వాళ్లు. నేను వైద్యుణ్ణి కాదలచుకోలేదు అన్నాడు.

బిడ్డ మీద మమకారంతో తల్లి దండ్రులు నీ యిష్టం నాయనా! అన్నారు.

# 21 రెండోసారి వచ్చిన ఆలోచన

ఆమె వృద్ధురాలు. ఆమె తమ్ముడు కూతురు పెళ్లి పక్క గ్రామంలో జరుగుతోంది. ఆమెకు తమ్ముడన్నా అతని కూతురన్నా ఎంతో ప్రాణం, తన దగ్గరున్న నగలు,బంగారం అన్నీ మూట కట్టి వాళ్ళకు యిచ్చి రావడానికి బయల్దేరింది. పక్కగ్రామమంటే దగ్గర్లో కాదు. ఒక రెండు మైళ్లువుంటుంది. మాంచి ఎండ. సూర్యుడు నిప్పులు కక్కుతున్నాడు. రెండు మైళ్ళకదా, వెళ్ళిపోవచ్చులే అని బయల్దేరింది.

రెండు ఫర్లాంగులు నడిచేసరికి అలిసిపోయింది. కాళ్లు నొప్పులు పెట్టాయి. ఒక చెట్టుకింద కూచుంది. ఒక బండి మాట్లాడుకుని వెళితే సరిపోయేది కదా! పైగా పెళ్ళి యింకా రెండ్రోజులుంది. మొదట ఈ నగలు వాళ్ళకు అందజే యడం ముఖ్యం. తరువాత తను వెళ్ళినా ఫరవాలేదు. కానీ బయల్దేరాను, వెళ్ళాలి, తప్పదు, అనుకుంది.

అంతలో ఒక యువకుడు ఆ దారంటే వెళుతూ కనిపించాడు. తొందరలో వున్నాడు. అతను నిజాయితీపరుడనిపించాడు. అతన్ని ఆపింది 'బాబూ' రాంపూరు గ్రామంలో మా తమ్ముడి కూతురు పెళ్లి జరగబోతోంది. అక్కడ యివ్వడానికి ఈ నగల మూట తీసుకునిపోతున్నాను. నేను తరువాత వస్తానని చెప్పి ఈ నగల మూట మా తమ్ముడికి అందిస్తే ఎంతో సంతోషిస్తాను ఈ సహాయం చేసిపెట్టు అంది.

ఆ యువకుడు, అమ్మ! మీకు సాయం చేయలేకపోతున్నందుకు, మన్నించండి. నేను చాలా త్వరగా వెళ్ళాలి. పైగా నేను వెళ్ళేది మీరు చెప్పిన గ్రామం గుండా కాదు. నా దారి వేరు. ఒక సందేశాన్ని సకాలంలో అందించాలి కాబట్టి ఏమీ అనుకోకండి. అని తనదారంటే తను వెళ్ళాడు.

వృద్ధురాలు ఆ యువకుడి నిజాయితీకి మెచ్చుకుంది. అతను వెళ్ళి పోయాడు. అతను వెళ్ళిపోయిన తరువాత తను కూడా మెల్లగా నడవడం ప్రారంభించింది. ఒక మైలు దూరం నడిచింది. దారిలో ఆమె మనసులో ఆలోచనలు కదిలాయి.

ఆ యువకుడు అపరిచితుడు. అతన్ని నమ్మినేను నగలు యిస్తే అతను మా తమ్ముడికి అందకుండా చేసినా నేను చేయగలిగింది లేదు. వుడాయిస్తే ఎవరికి చెప్పుకున్నా ఏలాభమూ వుండదు. అతను మంచివాడు కాబట్టి తనమార్గం వేరని తనదారంట తను వెళ్ళాడు.

నగలు తీసుకుని పారిపోయి వుంటే,ఈ ఆలోచనల్తో ఆమె గుండె ఝల్లుమంది. ఆమె మళ్ళీ అలసిపోయి ఒక చెట్టుకింద కూచుని నగల్ని పక్కన పెట్టుకుంది. ఆ సంచిని చూసుకుంటూ ఎండ తగ్గాకా వెళదామనుకుంది.

ఆ యువకుడు బండిపై వెళుతూ ఆలోచనలో పడ్డాడు, నేను అపరి చితుణ్ణి, ముక్కు మొఖం తెలియనివాడికి ఆమె నగల మూట యిస్తానన్నాది. నేను పిచ్చి వాడిలాగా తీసుకోకుండా వచ్చేశాను. మూట తీసుకుని నా దారంట నేను వెళ్ళినా నన్ను అడిగే వాళ్ళు వుండరు, అనుకుని 'ఐనా' యిప్పటికీ ఏమీ సమయం మించిపోలేదు ప్రయత్నిద్దాం అనుకుని బండిని వెనక్కి తిప్పాడు.

వృద్దురాల్ని వెతుకుతూ వస్తూవుంటే ఆమె చెట్టుకింద కనబడింది. 'అమ్మా! మన్నించండి. తొందరలో అలా అన్నాను. తరువాత మీకు సాయం చేద్దామనిపించింది. మీ నగలమూటను మీ తమ్ముడి దగ్గర చేరుస్తాను అన్నాడు. వృద్ధురాలు అతన్ని గమనించింది.

నీకు అంతశ్రమ అక్కర్లేదు. నేను సగం దూరం వచ్చేశా. పైగా మొదటిసారి యిచ్చినపుడు నువ్వు తీసుకోలేదు. అప్పుడు యివ్వకూడదని నాకూ అనిపించలేదు, తీసుకోవచ్చని నీకూ అనిపించలేదు. రెండో సారి ఆలోచన వచ్చే సరికి నాకూ సందేహాలు మొదలయ్యాయి, నీకూ కోరికలు ఆరంభమయ్యాయి. కాబట్టి తిరిగి వచ్చినందుకు కృతజ్ఞతలు నీ మార్గంలో నువ్వు వెళ్ళు, నా దారిలో నేను వెళతాను, అంది మౌనంగా తనదారంట తాను వెళ్ళాడు.